వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 29, జూన్ 2024 16 పేజీలు






# నేడు సీఎం పర్యటన

## వరంగల్‌కు వరాలు కురిపించేనా..?

## కోటి ఆశలతో ఓరుగల్లు ప్రజలు

2లో..

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

పార్లమెంట్ ఎన్నికల సమరం తర్వాత మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రష ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి నేడు ఓరుగల్లు, హన్మకొండ జిల్లాలకు



2 పేజీలో

# దారిదోపిడి ముఠా అరెస్ట్

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

గంజాయి మత్తు.. ఓరుగల్లు ప్రాంత యువతను చిత్తు చేస్తున్నది. అనేక ఏళ్లుగా పట్టణ ప్రాంతాలు గంజాయి రవాణాకు అడ్డాగా మారుతుంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి కిలోల కొద్దీ గంజాయి తరలించే ముఠాలు ఇప్పుడు కొత్తకొత్త మార్గాలను అన్వేషిస్తూ యథేచ్ఛగా గంజాయి మత్తును యువతకు అంట గడుతున్నది. ఇంజనీరింగ్ విద్యార్థులు, యువకులు, ఆకతాయిలను టార్గెట్ చేసు కుని వ్యసనం బారిన పడేలా చేస్తున్నది. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించవచన్న దురాలోచనతో కొంత మంది పక్క రాష్ట్రాలోని గంజాయి ముఠాలతో సంబంధాలు ఏర్పరచుకొని ఈ ప్రాంతానికి గంజాయి తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నారు. వరంగల్ జిల్లా కమిషనరేట్ పరిధిలో పలు

# రైతు ఋణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఏకకాలంలో ఋణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క
- అత్యాధునిక టెక్నాలజీతో కరకట్ట నిర్మాణం
- టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా. మంత్రి సీతక్క
- బిల్ట్ పున ప్రారంభానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



16 పేజీలో

మంగపేట ప్రభాతవార్త

కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతుల పక్షపాతి కాంగ్రేస్ పార్టీ అని రైతులకు ఏక కాలంలో ఋణమాఫీ చేసిన ఘనత కాంగ్రేస్ పార్టీ దేనని రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా సహాకార సంఘం కాంప్లెక్ స భవనాన్ని శుక్రవారం మంత్రి సీతక్క







# నేడు ఓరుగల్లుకు సీఎం రేవంత్ రాక

మొదటి పేజి తరువాత



రానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గత పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా ఓరగల్లు జిల్లా ప్రజలకు ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టగా ప్రజలకు ఇచ్చినహామీలు కొన్ని నెరవేర్చడం లేదనే విమర్శలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటుంది. విపక్షాల నుండి విమర్శలే కాకుండా ఎన్నికల మ్యానిఫేస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఆలస్యం అవుతుండటంతో ప్రజలు నిరుత్సాహంగా ఉన్నవిషయం తెలిసిందే. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ, రైతుబంధు, పెన్షన్స్ పెంపు గృహిణికి 2500 అమలు తదితర అంశాలపై ప్రజల నుండి కొంత వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీపై కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా రాష్ట్ర రాజదాని హైదరాబాద్ తర్వాత రెండో రాజదానిగా పిలువబడుతున్న ఓరుగల్లుకు గతపాలకులు వరాలు కురిపించి విస్మరించారనే విమర్శలు మెండుగా ఉన్నాయి. కాగా గత డిసెంబర్‌లో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో, లోక్ సభ ఎన్నికల సందర్భంలో సీఎం రేవంత్‌రెడ్డి రెండు మూడు పర్యాయాలు ఓరుగల్లుకు వచ్చిన సందర్భంగా ఓరుగల్లు నగర ప్రజలతో పాటు రూరల్ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాళిక సమస్యలపై దృష్టి సారిస్తానని పదే పదే చెప్పిన విషయం ఓరుగల్లు ప్రజలు నేటి సీఎం రేవంత్‌రెడ్డికి నేడు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాలోని సంగెం, గీసుగొండ పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పురోగాభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానికులకు, భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని నాటి మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ పలుమార్లు భరోసా ఇచ్చినప్పటికి వందకు 70 శాతం మంది స్థానికేతరులకే ఉద్యోగ అవకాశాలు కల్పించారనే విమర్శలు వెల్లువెత్తాయి. చింతపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఎలిప్యాడ్‌లో ప్రత్యేక ఫ్లైట్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేసి మెగా టెక్స్‌టైల్ పరిశ్రమ పురోభివృద్ధిపై అధికారులతో చర్చించనున్నారు. తదనంతరం వరంగల్‌లో నిర్మిస్తున్న అదునాతనమైన 24 అంతస్తుల ఆసుపత్రి పనులను పరిశీలించనున్నారు. అనంతరం సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి ఐడిఓసి సందర్శించనున్నారు. అనంతరం మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభిస్తారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సమీక్ష సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం చేయనున్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డులో నూతనంగా ఏర్పడిన మెడికోవో ఆసుపత్రిని ప్రారంభించనున్నారు. హన్మకొండ నగరంలోని



నయిమ్‌నగర్ పెద్దమోరి పనులను సందర్శించిన అనంతరం ఓరుగల్లు నగర సమగ్రాభివృద్ధిపై హన్మకొండ కలెక్టరేట్‌లో కూడా, కార్పొరేషన్ అధికారులతో రివ్యూ నిర్వహించనున్నారు. ఓరుగల్లు నగరంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌లతో సమీక్ష జరుపనున్నారు. ముఖ్యంగా నగరంలో గత పది సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ఆశతో ఎదురుచూస్తున్న లబ్దిదారుల విషయంపై, గజంకూడా జాగలేని నిరుపేదలకు నివేష స్థలాల కేటాయింపుపై, దీర్ఘకాలికంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నివేశన స్థలాలపై సైతం అధికారులతో సీఎం చర్చించనున్నారు. అంతేకాకుండా మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్దరణ పనులతో పాటు దక్షిణ మద్య రైల్వేలకు గుండెకాయగా ఉన్న కాజిపేట రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీ మంజూరి, మెరుగైన వైద్యం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధునాతన నిర్మిస్తున్న ఆసుపత్రి పనులపై, హన్మకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించనున్నారు. అంతేగాకుండా వరంగల్ స్మార్ట్ సిటి పనులతో పాటు నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సీఎం రేవంత్‌రెడ్డి పెడుతారన్న కోటి ఆశలతో ఓరుగల్లు నగర ప్రజలు వేచి చూస్తున్నారు. మరి నేడు సీఎం రేవంత్‌రెడ్డి ఓరుగల్లుపై వరాలు కురిపిస్తారో, సమీక్షలతోనే సరిపెట్టుకుంటారో వేచి చూడాలి.

## ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి
# ఎమ్మెల్యే స్థలపరిశీలన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మించనున్న వందపడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి టీఎస్ఆర్‌టీసీకి సంబంధించిన స్థలాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికి అందుబాటులోని ఆర్‌టీసీకి చెందిన నాలుగు ఎకరాల స్థలం ఉందని, ఆ స్థలం ఏరియా ఆస్పత్రి నిర్మాణానికి అనువైన స్థలమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతోనే ఈ పనిచేస్తున్నట్లు ఆయన తెలియచేశారు. ఆర్‌టీసీ డిపో ఏర్పాటుకోసం ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేసి ఆర్‌టీసీ సంస్థ అప్పగించడం జరిగిందని, కానీ ఇరవైమూడేళ్లు అయినా ఆ స్థలాన్ని ఆర్‌టీసీ వినియోగించుకోలేకపోయిందని తెలిపారు. నిరూపయోగంగా ఉన్న స్థలాన్ని వైద్య ఆరోగ్యశాఖకు బదలాయిస్తే వందపడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణానికి సరిగ్గా సరిపోతుందని తెలిపారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆర్‌టీసీ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వీలైనంత తొందరలో రాష్ట్ర ప్రభుత్వం ఆ స్థలాన్ని బదలాయించి ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతోపాటు సరిపడా సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. అదేవిధంగా మండలానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో విద్యాప్రమాణాలను మెరుగుపరిచి ఉన్నతమైన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేవిధంగా అలాగే పాఠశాలల్లో అన్నిరకాల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**-వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-రాష్ట్ర మంత్రి సీతక్క**

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:




విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రాలతో కలిసి ఏటూరునాగారం ఆకులవారి ఘనపురంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం పరిశీలించి, విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ తరగతులపై ఆసక్తి కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పి మహేష్ బాబా గీతే, ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఏటిడబ్ల్యూఓ దేశిరం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 5 రోజులుగా తాగునీటి
# సరఫరా లేక ఇబ్బందులు

**కొన్ని ప్రాంతాలకే పరిమితం స్థానికుల ఆగ్రహం**

పోచమ్మ మైదాన్, జూన్ 28, ప్రభాతవార్త



నగరంలో గత ఐదు రోజులుగా తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోచమ్మ మైదాన్‌లో జరుగుతున్న ప్రధాన పైపల్ లైన్ మరమ్మతు పనులు రెండురోజుల్లో పూర్తి కావల్సి ఉండగా బల్దియా అధికారుల పర్యవేక్షణ లేక గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా శుక్రవారం కొన్ని ప్రాంతాలకే నీటి సరఫరా పరిమితం అయింది. వరంగల్, దేశాయిపేట, ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ పరిధిలోని పోచమ్మ మైదాన్ వద్ద ప్రధాన పైప్‌లైన్ మంచినీటి ప్రధాన పైప్‌లైన్ మరమ్మతులకు గురువారం సాయంత్రం పూర్తయ్యాయని, నీటి సరఫరా గురువారం నుంచి యథాతథంగా జరుగుతుందని డిఇ రంగారావు తెలపగా, నీటిసరఫరా మాత్రం కొన్ని ప్రాంతాలకే చేయడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు నగరంలోని మిగిలిన మంచినీటి పైప్‌లైన్ మిగిలిన లీకేజీల మరమ్మతులు చేసే క్రమంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని అధికారుల పర్యవేక్షణలో మరమ్మతులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# దారిదోపిడి ముఠా అరెస్ట్

మొదటి పేజి తరువాత

శుక్రవారం మధ్యాహ్నం 3.30గంటల సమయంలో వాజేడు మండలంలోని జగన్నాథపురం వై జంక్షన్ వద్ద సిఐ కుమార్, వాజేడు ఎస్ఐ హరీష్‌ల ఆద్వర్యంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి వెంకటాపురం వైపు వస్తున్న తెలుపు రంగు షిఫ్ట్ డిజైర్ కారు పోలీసులను చూసి కొంత దూరంలోనే ఆపి వెనుకకు తిప్పి పారిపోవడానికి ప్రయత్నించగా,అప్రమత్తమైన పోలీసులు అట్టి వాహనంను ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద కత్తి లభించగా, అనుమానంతో వారి వివరాలు తెలుసుకొనగా వారు తన పేరు బట్ట నీరజ్‌కుమార్ వీరభద్రారం గ్రామం, కవ్వాల వెంకట శ్రీనివాస్, పాలెం గ్రామం, పూనేమ్ దిలీప్ అండ్ దివాకర్, వీరభద్రారం గ్రామం అని పోలీసులకు పట్టుబడ్డ ముగ్గురు యువకులు తెలిపారు. ఈనెల 25న అర్ధరాత్రి వాజేడు మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామ శివారులో లారీలను ఆపి, వారికి కత్తి చూపించి బెదిరించి వారి ప్రాణాలకు హాని కలిగించే విధంగా దాడి చేశామన్నారు. లారీ డ్రైవర్ వద్ద నుండి రూ.3000/-లు నగదును బలవంతంగా వసూలు చేసినట్లు విచారణలో చెప్పి నేరం అంగీకరించారు. పోలీసులు అట్టివారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి కత్తి, కారు వాహనం, రూ.1500/-లు నగదును సీజ్ చేశారు. తగు చర్యల నిమిత్తం ఆరెస్ట్ చేయడం జరిగిందని సిఐ కుమార్ తెలిపారు.ఎవరైనా ఆకతాయి యువకులు దారిదోపిడీలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.



# వసతిగృహ నిర్వహణపై విచారణ జరపాలి



గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త

గూడూరులోని గిరిజన బాలికల వసతిగృహం నిర్వహణ తీరుపై విచారణ జరపాలని టిబిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్‌నాయక్, ఎస్టీవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామన్ననాయక్‌లు డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం వీరు మహబూబాబాద్‌లోని గిరిజన సంక్షేమశాఖ డిడి ఎర్రయ్యకు మెమోరాండం అందజేసారు. వసతిగృహ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడంలేదని చెపుతున్నారని, వసతిగృహంలోని గదుల్లో సరైన ఫ్యాన్లు లేక రాత్రి పూట వెలుతురు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. గత విద్యాసంవత్సరంలో వసతిగృహ నిర్వహణలో అవకతవకలు జరిగాయని, వసతిగృహంలో ఉన్న రిజిష్టర్‌లో నమోదై ఉన్న పేర్లకు, విద్యార్థులు చదువుతున్న పాఠశాల రిజిష్టర్లో నమోదైన పేర్లకు చాలా తేడాలున్నాయని ఆరోపించారు. వెంటనే దీనిపై విచారణ జరిపించి గత సంవత్సరం ఎస్టీఓ ద్వారా జరిగిన చెల్లింపుల ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేసారు. అవకతవకలకు భాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి బానోతు మోహన్, ఎల్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జాటోతు విజయకుమార్ ఉన్నారు.




## పంటలు పరిశీలించిన వ్యవసాయాధికారులు

కేసముద్రం, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను వ్యవసాయాధికారులు శుక్రవారం పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న ప్రత్తి, మక్కజొన్న, జీలుగ, కూరగాయలు, ఆయిల్‌పాం తదితర పంటలను వీరు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేసారు. రైతులందరు తాము సాగు చేస్తున్న పంటలను వ్యవసాయశాఖ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని కోరారు. రైతులు పంట మార్పిడి చేసి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలు, ఆయిల్‌పాం తోటలు, కూరగాయల పంటలు సాగు చేయాలని సూచించారు. పంటలను పరిశీలించిన వారిలో జినుగు మరియన్న, శ్రీకోర్సా, అభిమన్యుడు, రవివర్మ ఉన్నారు

## మహిళా సాధికారత భవనం ప్రారంభం

కేసముద్రం రూరల్, జూన్ 28, ప్రభాతవార్త

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మహిళా సాధికారిత భవనాన్ని భవన స్థల దాత లక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. మహిళల సౌకర్యం కొరకు మండల సాధారణ నిధుల నుండి రూ.3.50లక్షల నిధులతో నిర్మించారు. ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపిపి చంద్రమోహన్, ఎంపిటిసి గుగులోతు సునితదస్రునాయక్, ఎపిఎం శివప్రసాద్, మానస, పద్మ, అశ్విని, సుమలత, యాకాంబరం, లక్ష్మణ్, మల్లయ్య, బిక్షపతి, ప్రభాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విభజన హామీలను కేంద్రం అమలు చేయాలి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విభజన హామీలను అమలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రెస్ మీట్‌లో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ విభజన జరిగి పది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు హామీలను అమలుపరచలేదని ధ్వజమెత్తారు. ఇటీవల ఎన్నికల్లో పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎంపీలు అందరూ పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అతి చిన్న వయసు కలిగిన రాష్ట్రమని రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని అన్ని శాఖల మంత్రులు అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మంజుల రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, లక్ష్మారెడ్డి, ఆదరి రవీందర్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, మడిపల్లి సదానందం, తాళ్లపల్లి సదానందం, కస్తూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వంగర పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏసీపీ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



పీవీ స్వగ్రామ వంగర పోలీస్ స్టేషన్‌ను కాజిపేట్ ఏసీపీ తిరుమలరావు సందర్శించారు. శుక్రవారం వంగర పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ రికార్డులను, పోలీస్ స్టేషన్ ఆవరణను పోలీస్ సిబ్బంది పనితీరుపై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లుతోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 3న గూడూరు మండల సభ

గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త

గూడూరు మండల సర్వసభ్య సమావేశం వచ్చే నెల 3న ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ వీరస్వామి తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపిటిసి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. మండలస్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశానికి ముందు మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## మధుయాష్కిని పిసిసి అధ్యక్షుడిగా నియమించాలి

గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త

విద్యావంతుడు, మృధుస్వభావి అయిన కాం గ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామగాని యాదగిరిగౌడ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎలాంటి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించకుండా పార్టీకి సేవలందించడమే కాకుండా కేంద్ర పార్టీ ముఖ్యులతో సత్సంబంధాలు కలిగిఉన్న వ్యక్తిగా మధుయాష్కిగౌడ్‌కు టిపిసిసి అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే బిసిలకు న్యాయం చేసినవారవుతారన్నారు.

## మార్కెట్ కమిటీలో బిసిలకు అన్యాయం

గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ నియామకంలో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అన్యాయం చేసారని బిజెపి మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్ ఆరోపించారు. మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు రెండింటిని రెడ్డి సామాజికవర్గీయులకే అంటగట్టి బిసిలను పక్కకు పెట్టారన్నారు. ఈ చర్య కాంగ్రెస్‌పార్టీలో రెడ్డి వర్గీయుల ఆధిపత్యాన్ని నిరూపిస్తున్నదన్నారు. ప్రజల మంచి కొరకు, అభివృద్ధి కొరకు బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు కూడా పాటు పడుతున్నారని, ఇప్పటికైనా బిసిలకు గుర్తింపునివ్వాలని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జిగా శివకృష్ణ

గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ గూడూరు మండల ఇంచార్జిగా పట్టణంలోని ఎసీ స్ కాలనీకి చెందిన హెచ్చు శివకృష్ణ నియామకమయ్యారు. ఈమేరకు శుక్రవారం గూడ నారులో నిర్వహి ంచిన ఎమ్మా ర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్న అనంతరం సదరు నియామకపు ఉత్తర్వులను ఎవ ర్మార్పీఎస్ జాతీయ కార ్యదర్శి గుగ్గిళ్ల పీ రయ్యమాదిగా చేతుల మీదుగా శివ కృష్ణకు అందజేసారు. ఈ సందర్భంగా పీర య్య మాదిగ మాట్లాడుతూ జూలై 7న నిర్వహించనున్న ఛలో వరంగల్ మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాశం సాంబయ్యమాదిగ, బోడ వెంకన్న, ఎల్లంకి వినయ్, తిరుపతి, శ్రీరాములు, ప్రభాకర్, శ్రీనివాస్, సునిల్ పాల్గొన్నారు.

# శుక్ర, మంగళవారాలు డ్రైడేగా పాటించాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ**

**డాక్టర్ మంతెన మౌనిక**

కాటారం, జూన్ 28, (ప్రభాతవార్త)

కాటారం మండలంలోని ప్రజలందరూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ విధిగా వారానికి రెండు రోజులు ఫ్రైడు డ్రైడే మరియు డ్రైడే ట్యూస్డే విధిగా నిర్వహించాలని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. ఇలా నిర్వహించడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని గ్రామాలలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇట్టి కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఇండ్లలో నీటి నిలువలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో లేదా ఇంటి పరిసరాలలో పాత టైర్లు,



కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ సీసాలు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువ గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. ఇండ్లలో వాడే కూలర్లు, ఫ్రిజ్, ఏసీలలో నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో చిన్న నీటినిలువ గుంతలను నీరు నిల్వలేకుండా పూడ్చి వేయాలని, పెద్దనీటి నిలువ గుంతలు ఉన్నచో వాటిలో వాడిన ఇంజనాయిల్ను పోయాలని, దానివల్ల నీటిపైన నూనె ఏర్పడి దోమలు గుడ్లు పెట్టుటకు ఆస్కారం ఉండదన్నారు. తద్వారా దోమలు వాటిపై వాలిన వెంటనే చనిపోతాయన్నారు. ఇంటిలోని డోర్, కిటికీల మూలలో, వాష్ రూములలో బజారులో దొరికే హిట్(బ్లాక్) దోమల నివారిణి స్ప్రేను చేసుకోవాలని ప్రతి ఒక్కరికి చెప్పాలని తెలిపారు. పిల్లలు గాని పెద్దలు గాని దోమలు కుట్టకుండా 'ఫుల్లీ స్లీవ్స్'(కాళ్లు, చేతులకు దోమలు కుట్టకుండా నిండు దుస్తులు) ధరించవలెనని చెప్పారు. ఇండ్లలో దోమలు లేకుండా ఉండుటకు మస్క్యూటో రీపెలెంట్స్ కూడా వాడుకోవలెనని చెప్పారు. దోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చేయాలని అన్నారు. ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

చిట్యాల, జూన్ 28, (ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల సదు పాయాలను కల్పించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రత్యేక నిధులు కేటాయించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అన్నారు. ఈ మేరకు శుక్రవారం జడల్‌పేట గ్రామ శివారు గాంధీనగర్, జడల్‌పేట పాఠశాలలను ఆయన సందర్శించి, పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. మండలంలో సుమారు 38 ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాలల నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఎం.డి. ఖాజా మొహియుద్దీన్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీఒ రామకృష్ణ, ఆర్ఐ రాజు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఇక నుండి ప్రతి సోమవారం ప్రజావాణి

కాళేశ్వరం, జూన్ 28, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు భూసంబంధిత సమస్యలపై ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి 1:00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమము తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మహాదేవపూర్ తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కావున మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు.

## సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి

**-కాళేశ్వరంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన**

**కాళేశ్వరం, మహాదేవపూర్ ఎస్సైలు**

కాళేశ్వరం, జూన్ 28, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రోజున కాళేశ్వరం మహాదేవపూర్ ఎస్సైలు చక్రపాణి, పవన్ కుమార్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. పెట్రోలింగ్ లో భాగంగా నెంబర్ ప్లేట్స్ లేని 14 మోటర్ సైకిల్స్, 1 కారుని సీజ్ చేసి కాళేశ్వరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం అట్టి వాహన చోదకులకు నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిగే పరిణామాల గురించి పోలీసులు వివరించి సీజ్ చేసిన వాహనాలకు నెంబర్ ప్లేట్స్ అమర్చి వదిలేశారు. ఎస్సైలు చక్రపాణి, పవన్ కుమార్ లు మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఆపదలో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు మాత్రమే వర్తించే విషయమని అన్నారు. రాత్రి వేళల్లో ర్యాష్ గా వాహనాలు నడిపే వారిని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని అన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండని పిల్లలు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



## జయముఖి ఇంజనీరింగ్ కాలేజిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్

చెన్నారావుపేట,జూన్ 28, (ప్రభాతవార్త)



స్థానిక జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రముఖ కంపెనీ టీవీఎస్ సుందరమ్ ఫాస్టనర్స్ లిమిటెడ్ తిరుపతి, ఆంధ్రప్రదేశ్ వారు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్‌ని కళాశాల చివరి సంవత్సరం చదువుతున్న సుమారు 60మంది విద్యార్థులకు నిర్వహించగా 22మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని, కంపెనీ హెచ్ఆర్ భరత్‌కుమార్, వసంత్‌కుమార్, తెలియజేశారు. మూడు అంచెల పద్ధతి ఆన్లైన్ ఎక్సమ్, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్ ద్వారా నియామకాలు జరిగాయని ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.ఇమ్మడి శ్రీరామ్ తెలపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ప్లేస్మెంట్ సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కళాశాల యాజమాన్యం దేవేందర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ వాహినిదేవి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ.జానకి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పి.శ్రీనివాసరావు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.శ్రీరామ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన నాయకులు

చెన్నారావుపేట, జూన్ 28, (ప్రభాతవార్త)

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ బాలునాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. విదేశీ పర్యటన ముగించుకొని హన్మకొండకు విచ్చేసిన పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా జల్లి గ్రామంలో సీసీ రోడ్లు, స్మశాన వాటికలో బోర్లు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుపగా ఎమ్మెల్యే దొంతి వెంటనే స్పందించి త్వరలోనే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాని మాట ఇచ్చారు. జల్లి గ్రామం తరుపున ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. అంబాల రవి, భాస్కర్, కొర్ర భద్రు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ సెల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-తహసిల్దార్ ఎం డి ఖాజా మొహియుద్దీన్**

చిట్యాల, జూన్ 28, (ప్రభాతవార్త)



భూ సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో గ్రీవెన్స్ సెల్ ఉంటుందని తహసిల్దార్ ఎం డి ఖాజా మొహియుద్దీన్ తెలిపారు. భూములకు సంబంధించి ఫిర్యాదులు చేసుకోవాలని కోరారు. గతంలో జిల్లా కేంద్రాలలో నిర్వహించే గ్రీవెన్స్‌లను, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మండల కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**-ప్రతి సోమవారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశం**

**-తహసిల్దార్ రవి కుమార్ వెల్లడి**

మల్హర్‌రావు, జూన్ 28, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్ల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారం వచ్చే సోమవారం నుండి ప్రతి సోమవారం ఉ. 10:30నిల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకొని తమ సమస్యల పై దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ తెలిపారు.

# స్పోర్ట్స్ సిటీగా మారుతున్న హనుమకొండ నగరం

**-క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్**

ప్రభాతవార్త- సుబేదారి:



స్వల్ప వ్యవధిలోనే గణీయమైన ప్రగతిని సాధిస్తూ హనుమకొండ స్పోర్ట్స్ సిటీగా మారుతోందని, తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఏ.వాణి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధితో పాటు క్రీడా పాఠశాల ఎంపికలను పర్యవేఓఇంచారు. తొలుత స్టేడియంలోని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను పరిశీలించారు. కూడా ఆధ్వర్యంలో గ్రాస్ నిర్మాణంతో పాటు నగర మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ట్రాక్ మధ్యలో నూతనంగా రెజ్లింగ్ హాల్ నిర్మిస్తుండడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న బాలికల వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు. కొత్త భవన నిర్మాణం ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని డివైఎస్ఓ అశోక్ కోరారు. నాటి కమీషనర్ నేటి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు డివైఎస్‌వో వివరించారు. అనంతరం స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాల ఎంపికల నిర్వహణ తీరును పరిశీలించారు. దీనిలో భాగంగా 800 మీటర్ల పనుగు పందెంను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. మెరుగైన ప్రగతి కనబరిచి ఎక్కువ మంది విద్యార్థులు, క్రీడా పాఠశాలలకు ఎంపికకావాల న్నారు. తదనంతరం బస్టాండ్ సమీపంలో ఉన్న యువజన శాఖ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందుతున్న కంప్యూటర్, టైలరింగ్ శిక్షణార్థులతో శిక్షణ కార్యక్రమ నిర్వాహణ గురించి తెలుసుకున్నారు. స్వల్ప వ్యవధిలోనే విశేష అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్‌కుమార్‌ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సూపరింటెండెంట్ మహ్మద్ నయిమ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఖోఖో అసోసియేషన్, ప్రధాన కార్యద ర్శులు బి.కైలాస్‌యాదవ్, తోట శ్యాంప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ వన్ డిపోలో నేడు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

ప్రభాతవార్త-బాలసముద్రం:



టిజిఎస్ఆర్‌టిసి వరంగల్ వన్ డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు(శనివారం) డయల్ యువర్ డిఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9866373825 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని కోరారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమములో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు. ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా 9866373825 ఫోనులో సంప్రదించాలని కోరారు.

## దేశం దశ, దిశ మార్చిన నేత పీవీ

**-మాజీ చీఫ్ విప్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభాతవార్త-బాలసముద్రం:



దేశం దశ, దిశ మార్చిన నేత పీవీ నరసింహారావు అని మాజీ చీఫ్ విప్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు, వినోద్ కుమార్‌లతో కలిసి హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌తో కలిసి పీవీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ అని, ఆయనకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారని అన్నారు. పీవీ శతజయంతిని సైతం అధికారికంగా ఘనంగా నిర్వహించారని గుర్తు చేశారు. భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న సైతం పొందారని, దేశ ప్రధానిగా సేవ చేశారని, ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చిన గొప్ప ఆర్థికవేత్త అని కొనియాడారు. గొప్ప పాలన దక్షుడు పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ బిడ్డ, తెలుగు దేశ ప్రధానిగా సేవలు అందించడం తెలుగు వారందరికీ, తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు.

## ఆదర్శ పాఠశాల ఎఫ్ఏసీగా పివివి గణేష్‌కుమార్

పర్వతగిరి, జూన్ 14, ప్రభాతవార్త

ఆదర్శ పాఠశాల/కళాశాల ఎఫ్ఏసీగా పివివి గణేష్‌కుమార్‌కు నోడల్ ఆఫీసర్ జి.లింగారెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఇందుకు ముందున్న ప్రిన్సిపాల్ పి.శ్రీదేవి ఆరు నెలలు విదేశాలకు వెళ్లినందున వారి స్థానంలో గణేష్‌కుమార్‌కు ఉత్తర్వులు అందించడం జరిగింది. నూతనంగా నియమించబడిన ప్రిన్సిపాల్‌కు ఎంఐసీ కోఆర్డినేటర్ జయరాజు, ఉపాధ్యాయ అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ నిర్దేశం చేసిన ప్రజ్ఞాశాలి బహుముఖ ఆర్థికవేత్త పీవీ

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ నిర్దేశం చేసిన ప్రజ్ఞాశాలి బహుముఖ ఆర్థికవేత్త, బహుభాషా కోవిదుడు, దివంగత మాజీ ప్రధాని, తెలుగు జాతి ముద్దుబిడ్డ పివి నరసింహారావు అని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మరియు హన్మకొండ బస్టాండ్ కూడలిలో ఉన్న కాంస్య విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు అని అన్నారు. ఆర్థశాస్త్రం, చరిత్ర, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ 4వ ముఖ్యమంత్రిగా విశేష సేవలందించిన తెలంగాణా ముద్దు బిడ్డ అని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 1972లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థను రూపు మాపి దున్నే వాడికే భూమి అని పిలుపునిచ్చారు. ఆయన హయాంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకి రెసిడెన్సియల్ విద్యను ప్రారంభించారన్నారు. పార్టీకి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ, బాబ్రి మసీదు వివాదం 1991 ఆర్థిక మాంద్యం, మహారాష్ట్రలో భారీ భూకంపం లాంటి సంఘటనలను సమర్థవంతంగా ఎదుర్కొన్న వ్యక్తి పివి నరసింహారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ అండ్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టీపీసిసి కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, బంక సరళ, మనసారాంప్రసాద్, గుంటి స్వప్న, తాళ్లపల్లి మేరీ, బండారి జనార్ధన్, నల్ల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, గాండ్ల స్రవంతి, మొహమ్మద్ జాఫర్, కట్ట రఘుపాల్ రెడ్డి, మండల సమ్మయ్య, కొన శ్రీకర్, బంక సతీష్ యాదవ్, వాళ్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జులై ఒకటి 2024 నుండి రాజదాని బస్సు చార్జీలతో గరుడ ప్లస్ సేవలు

ప్రభాతవార్త-బాలసముద్రం:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హనుమకొండ నుండి హైదరాబాద్‌కు రాజదాని బస్సు చార్జీలతో రూ.370 గరుడ ప్లస్ సేవలను అందుబాటులో ఉంచేందుకు సిద్దమవుతోంది. ఒకటి జులై 2024 నుండి, 30 సెప్టెంబర్ 2024 వరకు ప్రయాణికులు రూ.370 రూపాయల చార్జీతో గరుడప్లస్ బస్సులో ప్రయాణించవచ్చు. ప్రయాణికులకు ఇట్టి సువర్ణావకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోగలరని వరంగల్ రీజనల్ మేనేజర్ డి.విజయభాను కోరారు. ఒకటి జులై 2024 నుండి, 30 సెప్టెంబర్ 2024 వరకు రాజధాని బస్సు చార్జీలతో రూ.370 గరుడ ప్లసన సేవలు ప్రారంభమవుతున్నాయి. ఈ సేవలు ప్రయాణికులకు సహజ, సులభ వికల్పాలకు అందిస్తాయని రీజినల్ మేనేజర్ అన్నారు.

## ఆర్టీసి బస్సు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రభాతవార్త- బాలసముద్రం:



టిజిఎస్ఆర్‌టిసి భూపాలపల్లి డిపోకు చెందిన టీఎస్09జడ్8016 అను నెంబర్ గల బస్సు మధ్యాహ్నం 2.45 నిమిషాలకు హనుమకొండ బస్టాండు నుండి భూపాలపల్లి వెళ్లే క్రమంలో హనుమకొండ బస్టాండ్ సమీపంలో అశోక టాకీస్‌కి వెళ్లే రూట్ సర్కిల్ వద్ద రకాలకి చెందిన వీరగంటి చిన్నకొమురయ్య(78) సంవత్సరాల ఒక వృద్దుడు సర్కిల్‌ని దాటుతున్న క్రమంలో బస్సుకు తాకి క్రిందపడ్డాడు. బస్టాండు సమీపంలోని సర్కిల్ వద్ద బస్సును మలుపు తిప్పుతున్న క్రమంలో ఆ వ్యక్తిని గమనించిన డ్రైవర్ వెంటనే సడన్ బ్రేక్ వేయడం జరిగింది. బస్సు ముందు భాగంలో ఆ వ్యక్తి యొక్క ఎడమకాలు మీద నుండి బస్సు ముందు టైరు వెళ్లడంతో కాలుకు తీవ్ర గాయమై కిందపడటం జరిగింది. వెంటనే ఆర్టీసి వారు స్థానిక 108కు సమాచారం అందించి అతన్ని ఎంజిఎంకి హుటాహుటిన తరలించారు. ఆ వ్యక్తికి ఎంజిఎంలో చికిత్స జరుగుతున్న క్రమంలో ఎడమ కాలు ఆపరేషన్ చేసి తీసివేయవలసి వస్తుందని సమాచారం.


## ఎస్ఐగా పదోన్నతి పొందిన సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పిండి కొమురయ్య

ప్రభాతవార్త-సుబేదారి:

శుక్రవారం రోజు సీనియర్ బాల్‌బ్యాడ్మింన్ క్రీడాకారుడు పిండి కొమురయ్యకు ఎస్ఐగా పదోన్నతి లభించింది. 1985 బ్యాచ్‌కు చెందిన పిండి కొమురయ్య ఏఎస్ఐగా హనుమకొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. క్రమంలో వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా పదోన్నతి కల్పించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొమురయ్య జాతీయస్థాయి సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఈ సందర్భంగా బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులు క్రీడాభిమానులు పదోన్నతి పొందిన కొమురయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పారిశుద్ధ్యం కొరవడి కంపు కొడుతున్న ములుగు ఏరియా ఆసుపత్రి


పేరుకే పెద్దాసుపత్రి
సౌకర్యాలు లేక రోగుల ఇబ్బందులు
పారిశుద్ధ్య చర్యలు సక్రమంగా లేకపోవడం
మరింత ఇబ్బందులు పడుతున్న పేషెంట్లు
జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి
బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్

**ములుగు, జూన్ 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ప్రజలకు వైద్య సేవలందించే ఏరియా ఆసుపత్రి లో పారిశుద్ధ్యం కొరవడిందని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. ములుగు ఏరియా ఆసుపత్రిని, సౌకర్యాలను, రోగుల ఇబ్బందులను ఆయన శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకే పెద్దాసుపత్రని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాల్సిన ప్రభుత్వాసుపత్రిలో వసతులు కరువైనాయని ఆయన తెలిపారు. వివిధ రకాల రోగాలతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులు పారిశుద్ధ్యం, వసతులు సరిగా లేనందున తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరిపడా డాక్టర్లు లేనందున కొంత మంది సిబ్బందితోనే కాలం వెళ్లదీస్తున్నారని ఆయన అన్నారు. ఏరియా ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేనందున ప్రజలకు మెరుగైన వైద్యం అందక నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఏరియా హాస్పిటల్‌లో సరిపడా వైద్యులను నియమించాలని జంపన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో అపరిశుభ్రత నెలకొని ఉందని, అసలే వర్షాకాలం రోగానికి అతిథి లాంటిదని, ఈ కాలంలో అనారోగ్యంతో వస్తున్న ప్రజలకు ఇక్కడ అపరిశుభ్రంగా ఉండటం వలన వాళ్ల రోగాలు తగ్గక మరింత ప్రబలుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. ఆసుపత్రిలో 20 టాయిలెట్స్ ఉన్నప్పటికీ అందులో కేవలం మూడు, నాలుగు మాత్రమే పనిచేయడం సిగ్గుచేటని, టాయిలెట్స్ సరిగా పనిచేయక రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. మెరుగైన వైద్య సేవలందుతాయని ఆసుపత్రికి వస్తున్న రోగులకు సరిపడా వైద్యం అందక ఇక్కడి డాక్టర్లు వరంగల్ కు రిఫెర్ చేస్తున్నారని, దీనితో ఎమర్జెన్సీ సేవలకు వచ్చే పేషెంట్లు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. వైద్యులు సరిగా లేకపోవడం, ఉన్న వారు సరైన వైద్యం అందించక పోవడంతో రోగులు అన్ని రకాలుగా నష్టపోతున్నారని, ఎలక్ట్రికల్ సానిటరీ అన్ని అందుబాటులో ఉండేలా చూడాలని, బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ వివరించారు. ములుగు జిల్లా కలెక్టర్, మరియు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట గుండారపు రాజు, అన్నారపు నాగార్జున, దేవన బోయిన శ్రీను, బుర్రి దేవేందర్, సతీష్, తిరుపతి, లక్ష్మణ్, విజయ్ తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

-వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
-రాష్ట్ర మంత్రి సీతక్క



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:** విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రాలతో కలిసి ఏటూరునాగారం ఆకులవారి ఘనపురంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం పరిశీలించి, విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ తరగతులపై ఆసక్తి కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పి మహేష్ బాబా గీతే, ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఏటిడబ్ల్యూఓ దేశిరం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన మాజీ పీఏసీఎస్ చైర్మన్ సమ్మిరెడ్డి



**ములుగు, జూన్ 28, ప్రభాతవార్త :** ములుగు నూతన ఎస్సైగా ఇటీవల విధుల్లో చేరిన వెంకటేశ్వర్ రావును ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ వేముల సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా వచ్చిన ఎస్సైకి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు తాము సహకరిస్తామని ఆయన తెలిపారు. ప్రాణాలకు తెగించి ప్రజలకు రక్షణ కవచంలా ఉండే పోలీసులు చాలా విలువైన వారని అన్నారు. ఎస్సై వెంకటేశ్వర్ రావు గత కొన్నేళ్లుగా ములుగు జిల్లాలోని మంగపేట, తాడ్వాయి మండలాల్లో ఎలాంటి రిమార్కు లేకుండా విధులు నిర్వర్తించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముషినపల్లి కుమార్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, ఒజ్జల రవి, తంగళ్లపల్లి శ్రీనివాస్, కడాసుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరు చదవాలి... అందరు ఎదగాలి...

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి
బాలికలు, బాలురు అనే వ్యత్యాసం చూపొద్దు
ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు
బాలరక్ష భారత్ సంస్థ ప్రతినిధి తేజావత్ రవికుమార్




**ములుగు, జూన్ 28, ప్రభాతవార్త :** అందరు చదవాలి, అందరు ఎదగాలని జడ్పిహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున బాలరక్ష భారత్ ఫ్యూర్ ప్లే మరియు విద్యాశాఖ ములుగు సమన్వయంతో బాలరక్ష భారత్ సంస్థ ప్రతినిధి తేజావత్ రవి కుమార్ ఆధ్వర్యంలో సేఫ్ బ్యాక్ టూ స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రధాన వీధుల్లో ప్ల కార్డులు ధరించి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులకు సహకరించాలని అన్నారు. బాలురు, బాలికలు అనే వ్యత్యాసం లేకుండా తమ పిల్లలను తల్లిదండ్రులు పెంచాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు బడి వయస్సు పిల్లలను విధిగా పాఠశాలలో చేర్పించాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని బాబురావు కోరారు. బాలరక్ష భారత్ సంస్థ ప్రతినిధి తేజావత్ రవి కుమార్ మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు అత్యంత సురక్షితమైన ప్రదేశం అని బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 3౧న రామప్ప ఖరీఫ్ సాగునీరు విడుదల

ఆయకట్టు రైతులు హాజరుకావాలి
డీఈఈ రవీందర్ రెడ్డి, ఏఈఈ శ్రీకాంత్

**వెంకటాపూర్, జూన్ 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం పాలంపేట శివారులోని రామప్ప సరస్సు నుండి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయనున్నట్లు ఏఈఈ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ములుగు నీటిపారుదల డీఈఈ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. రామప్ప చెరువు ఆయకట్టు రైతులు ఉదయం 10 గంటలకు రామప్ప చెరువు వద్దకు రావాలని ఆయన కోరారు. రామప్ప చెరువు మొత్తం ఆయకట్టు 5180 ఎకరాలు కాగా అందులో టవర్ స్లూయిస్ నుండి ఒగరు చానల్ 3100 ఎకరాలు, వీర్ల చానల్ 380 ఎకరాలు, బూరుగు చానల్ 400 ఎకరాలు, మరియు టైగర్ స్లూయిస్ నుండి సోమి చానల్ 1100 ఎకరాలు, కొత్త కాలువ 200 ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఆయన తెలిపారు.

# డీఈఓ కార్యాలయాన్ని ముట్టడించిన ఏబివిపి

పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, అధిక ఫీజుల
వసూళ్లతో దోపిడీ చేస్తున్న ప్రైవేటు స్కూల్స్ ?
ప్రైవేటు స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
ఏబివిపి ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్

**ములుగు, జూన్ 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబివిపి ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏబివిపి ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చి పదేళ్ళు గడిచినప్పటికీ విద్యార్థుల బ్రతుకులు మారడం లేదని ఆయన అన్నారు. నిరుపేద విద్యార్థులు కార్పోరేట్ బడిలోకి పోలేక ప్రభుత్వ బడులకు వెళ్లామంటే కనీస సౌకర్యాలు కొరవడినాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను నిబంధనలు పాటించకుండా దోపిడి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం, అధిక ఫీజుల వసూళ్లు చేస్తున్నారని, నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ఏబివిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని మమన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జస్వంత్, శ్రీతాన్, నవనీత్, రోహిత్, కార్తీక్, పూర్ణ, సందీప్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి సేవించిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** గంజాయి సేవించిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం గంజాయితో పట్టుబడిన నలుగురు వ్యక్తుల అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి తయారు చేసిన పదార్థాలు గుర్చి సమాచారం తెలిసినట్లుయితే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు. కలవేని ప్రవిణ్ కుమార్, వెంకటేశ్, అక్షయ్, జోసెప్ వారి నుండి 4 కిలోల 700 గ్రాముల గంజాయి,30 గ్రాముల గంజాయి చాకెలెట్స్ నాలుగు మొబైల్ ఫోన్స్,రెండు బ్యాగ్స్,రెండు ద్విచక్ర వాహానాలను స్వాదినం చేసుకోవడం జరిగిందని అన్నారు.ప్రవిణ్ చెక్కెడ అనందరావు ఆసుపత్రిలో నర్సిగ్ కోర్సు చేస్తు బొమ్మకల్ నందు సాయి చరణ్, సాయితో కలిసి అద్దెకు రూం తీసుకొని చరణ్, ప్రవిన్, గంజాయిని అక్షయ్‌కి తెలిసిన వ్యక్తి వద్ద భద్రచలంలో కొనుకొని వచ్చి అట్టి గంజాయిని రూంలో పెట్టుకొని ముగ్గురు కలిసి గంజాయిని వేములవాడ సిరిసిల్లలో పోన్ ద్వారా ఇతరులకకు తెలుపుతూ వారికి అమ్ముతూ లాబాలు పొందుతున్నారు. గత నాలుగు రోజు క్రితం ప్రవిణ్ చరణ్ కలిసి గంజాయితో సిరిసిల్ల అమ్ముదానికి సాయిరాం బైక్‌పై కొత్త చెరువు వద్ద స్మశాన వాటిక వద్దకు విచ్చిన తర్వాత చరణ్ తనకు తెలిసిన వ్యక్తి పోన్ చేయాగా కొద్ది సమయం తర్వాత వెంకటేశ్ అక్షయ్‌ల జొసెప్ అక్కడికి చేరుకొని గంజాయి చాకెట్లు అమ్మగా వారిని పట్టుకునే క్రమంలో చరణ్ సాయిరాం డబ్బులు మరియు కొంత గంజాయి తో పారిపోగ ప్రవిణ్ వెంకటేశ్,జోసెఫ్‌లను పట్టుకోడం జరిగిందని అన్నారు. చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం చేసుకోవడంతో మీతో పాటు మీ కుటంబ సభ్యుల గౌరవం పోతుందని వారు బాదపడుతారని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి చంద్రశేఖర్, సిఐ రఘుపతి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త న్యాయ చట్టాలు జూలై 1 నుంచే అమల్లోకి వస్తాయి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జూలై 1 నుంచి కొత్త న్యాయ చట్టాలు అమల్లోకి రానున్నాయి.భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 531 సెక్షన్లు,భారతీయ న్యాయ సంహిత 358 సెక్షన్లు,భారతీయ సాక్ష్యం అధినియమం 170 సెక్షన్లతో నేర దర్యాప్తు,విచారణ ప్రక్రియలో కీలక మార్పులు రానున్నాయి.ఆ కీలక మార్పుల్లో కొన్ని ముఖ్యమైన అంశాలను జగిత్యాల పట్టణ న్యాయవాది,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఇలా వివరించారు.బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెల్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనను పిర్యాదు చేయవచ్చు.జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ స్టేషన్లో అయినా పిర్యాదు చేయొచ్చు.అరెస్టు సందర్భాల్లో బాధితులు తమ సన్నిహితులకు, బంధువులకు తన పరిస్థితిని తెలియసేసే హక్కు ఉంటుంది.అరెస్టుల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లా ప్రదాన కేంద్రాల్లో బహిరంగంగా ప్రదర్శిస్తారు.హేయమైన నేరాల్లో ఇక నుంచి ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరి.మహిళలు,చిన్నారులపై జరిగే నేరాల పరిష్కారానికి దర్యాప్తు 2 నెలల్లోనే పూర్తి కావాలి.ఇక సమన్లు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపచ్చు.మహిళా నేరాలకు సంబంధించి బాధితురాలి వాగ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాలి.వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి.బాధితులతో పాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంది.వీటితోపాటు పోలీస్ రిపోర్ట్,ఛార్జీ షీట్, స్టేట్మెంట్స్, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చును.సాక్షుల భద్రతను,వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకొని సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలంను ఆడియో, వీడియో ద్వారా పోలీసులు నమోదు చేయాలి. మహిళలు,దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు,60 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సున్న వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది.వారు తామున్న చోటు నుంచే పోలీసుల సాయం పొందొచ్చని కొత్త చట్టాల్లోని కొన్ని కీలక మార్పుల అంశాలను న్యాయవాది హరి అశోక్‌కుమార్ వివరించారు.

# యుద్ధ ప్రాతిపదికన జాతీయ రహదారి భూ సేకరణ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వరంగల్-మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూసేకరణపై అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్‌తో సంబంధిత అధికారులతో సమీక్షించారు. వరంగల్:-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణం భూసేకరణ ప్రక్రియ పురోగతి వివరాలు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి పెద్దపల్లి జిల్లాలో 204.46 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా, ముందస్తుగా



ఫిబ్రవరి 23, 2024న 152.26 హెక్టార్ల భూమి నోటిపై చేసి, పబ్లిక్ నోటీస్ 1 జారీ చేశామని, 60 రోజుల గడువు ముగిసిన తర్వాత మే 8, 2024న పబ్లిక్ నోటీస్ 2 విడుదల చేశామని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి ప్రభుత్వం సారించిందని అన్నారు. జిల్లాలోని ఇంజనీరింగ్, రెవెన్యూ సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి జాతీయ రహదారి నిర్మాణం వల్ల నష్టం జరిగే చెట్లు, బావులు, ఇండ్లు మొదలగు వాటిని సర్వే నిర్వహించి, వాటికి నష్టపరిహారం చెల్లించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మంథని ఆర్డీఓ హనుమ నాయక్, తహశీల్దార్‌లు, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్ సునీత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు సంబంధించిన పలు టెండర్లు ఖరారు

- అదనపు కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పారదర్శకంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు సంబంధించి పలు టెండర్లు ఖరారు చేశామని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి పలు అంశాలపై దాఖలైన టెండర్లను ఓపెన్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సాంఘిక సంక్షేమ శాఖ విద్యాలయాల సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ జెజె థెరిస్సా, డిపిసి సభ్యులు, ప్రిన్సిపాల్, టెండర్ దారులు తదితరులున్నారు.

# విత్తన దుకాణాల తనిఖీ



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :** పట్టణంలోని పలు విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వాణి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా మండల కేంద్రంలోని మల్లన్న సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణంలో తనిఖీ నిర్వహించి, అమ్మకాల సమయంలో డీలర్లు చేయవలసిన పనులు తెలిపారు. దుకాణాల్లోని స్టాక్ బోర్డు, విత్తన నిలువ రిజిస్టర్లు, లైసెన్సులు అన్ని సరిగ్గా ఉండాలని, రైతులకు తాము కొనుగోలు చేసిన వాటిని పూర్తి వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల తీరుపై

# జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలి

- ప్రభుత్వ బడుల్లో వసతులు కరువు - ప్రైవేట్ సంస్థల్లో ఫీజుల దోపిడీ
- డిఈవో కార్యాలయాన్ని ముట్టడించిన ఎబివిపి నాయకులు, విద్యార్థులు
- అరెస్ట్ చేసిన పోలీసులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాల తీరుపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నియమ, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న జిల్లా విద్యా శాఖ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిక్తంగా మారింది. కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించిన విద్యార్థి నాయకులను పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ ఆధ్వర్యంలో సిఐ ఆర్.కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేష్, డిస్ట్రిక్ గార్డ్స్ అదుపులోకి తీసుకొని, అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్న విద్యా రంగం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలు, ప్రభుత్వాలు మారాయే తప్పా పరిపాలన విధానం మాత్రం మారలేదని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూస్తుంటే విద్యా రంగానికి ఎమర్జెన్సీ విధించినట్లు కనిపిస్తోందని అన్నారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేవని, ప్రైవేట్ పాఠశాలలకు పంపితే అడ్డూ అదుపు లేని ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక ం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు కనీసం పౌష్టికాహారాన్ని పెట్టలేని దీనస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. నాణ్యతలేని ఆహారం విద్యార్థులకు అందించడం వల్ల ఫుడ్ పాయిజన్‌తో అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, మరెంతో మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గు చేటని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో ఫీజుల దోపిడీ, బహిరంగంగా పుస్తకాలు విక్రయిస్తున్న జిల్లా విద్యా శాఖ అధికారిని చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల రాజశేఖర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యా రంగంలో మౌళికక వసతుల కల్పనకు కృషి చేయాలని, లేకపోతే మహోద్యమాలు చేపట్టి విద్యార్థుల సత్తా చాటుతామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్, కరీంనగర్ విభాగ్ హస్టల్స్ కన్వీనర్ రానూరి ప్రవీణ్, నగర కార్యదర్శి అరవింద్, నాయకులు సందీప్, అరవింద్, వంశీ, విష్ణు, సిద్ధార్థ, దినేష్, పిడుగు, విద్యార్థులున్నారు.



# నెంబర్ ప్లేట్స్ నిండా నిర్లక్ష్యం

**-పోకిరీలు,ఆకతాయిలు,యువకులకు నెంబర్స్ లేవ్**

**-నెంబర్ ప్లేట్స్ కనిపించకుండా ఎత్తులు**

పరకాల-(ప్రభాతవార్త):

ట్రాఫిక్ నిబంధనలను పాటించని కారణంగా పట్టణంలో అధిక శాతం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.కొందరు మద్యం సేవించి వాహనాలు నడిపిస్తుంటే మరికొందరు అడ్డదిడ్డంగా వాహనాలు నడిపిస్తున్నారు. ఇంకొందరు సెల్ ఫోన్ డ్రైవింగ్ లేదా రాంగ్ రూట్లో యథేచ్ఛగా వెళ్లడంతో ఎదురుగా వచ్చే వారిని ఢీ కొడుతున్నాయి.ఈ క్రమంలో అమాయకులు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తోంది.ఈ క్రమంలో ప్రమాదం చేసిన వారిని పట్టుకోవాలని పోలీసులు ప్రయత్నిస్తే కష్టతరమవుతోంది.చాలామంది వాహనదారులు నెంబర్ ప్లేట్స్ లేకుండానే రోడ్లపైకి వస్తుండడంతో పోలీసులకు చిక్కడం లేదు.

**పోలీసులు పట్టుకోలేరన్న ధీమా**

ద్విచక్ర వాహనాలతో రోడెక్కే యువకులకు పగ్గాలు లేకుండా పోతోంది.ఎలాగూ నెంబర్ ప్లేట్ లేదు,పోలీసులు పట్టుకోలేరన్న ధీమాతో అధిక శాతం మంది యువకులు రేసింగ్లో పాల్గొంటున్నారు.మరికొందరైతే ట్రాఫిక్ నిబంధనలు తమకు వర్తించవన్న తీరులో వ్యవహరిస్తున్నారు.పోలీసులు గుర్తించకుండా కొందరు యువకులు వాహనానికి ఉన్న నెంబర్ ప్లేట్లను ఓ పక్కా వంచేస్తున్నారు.మరికొందరు రంగులు వేస్తున్నారు. ఇంకొందరు పేయింట్ పోయేట్టు నెంబర్ను తుడిచేస్తున్నారు.ఇంకొందరు మాస్కులు పెట్టడం,నెంబర్ ప్లేట్స్ ఉన్నా వాటికి ఏదో అడ్డం పెడుతున్నారు. ఇలా చేస్తున్న వారే రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలపై దూసుకెళ్తున్నారు. రోడ్డుపై ప్రమాదం చోటు చేసుకున్నా ఆగకుండా దూసుక ఎళ్తున్నారు.ముఖ్యంగా పోకిరీలు, నేరస్తులు, ఆకతాయిలు ఇలాంటి చర్యలకు పాల్పడు తున్నారు. పరకాల పట్టణంలో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలతో పాటు మైనింగ్ డ్రైవింగ్పై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ఏదైనా సంఘటన జరిగితే అంతే సంగతులు..**

పట్టణంలో చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల్లో 60శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించినవే.బాధితుల్లోనూ యువతే ఎక్కువగా ఉంటున్నారు.కొన్ని సందర్భాల్లో పాదచారులు, అమాయకులు గాయాల పాలు అవుతున్నారు.ఎలాంటి తప్పు చేయని వారు మృతి చెందడం అదరినీ కలిచి వేస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో తమ వారు మృతి చెందడం చూసి బాధి తులు తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.కొందరు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం,మరికొన్ని సంఘటనలో క్షతగాత్రులుగా మారుతున్నారు.అయితే ఢీ కొట్టిన వాహనాలను పట్టుకోవడంలో కొన్ని సార్లు పోలీసులకు కష్టంగా మారుతోంది.కొన్ని వాహనాలకు నకిలీ నెంబర్లుండగా, మరికొన్ని వాహనాలను నెంబర్లు లేకుండానే తిరుగుతున్నాయి.ఇంకొందరు ఉన్న నెంబర్ ప్లేట్ను వంకరగా వంచేస్తున్నారు.దాంతో ఏదైన సంఘటన జరిగిన సమయంలో పోలీసుల విచారణ ముందుకు వెళ్లడం లేదు.

## అప్రమత్తతో విధులు నిర్వర్తించాలి

**-కాళేశ్వరం పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ కిరణ్ ఖరే**

కాళేశ్వరం, జూన్ 28, ప్రభాతవార్త



మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని పోలీసులు మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం కాళేశ్వరం పోలీసు స్టేషన్ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో మావోల ప్రాబల్యం ఉన్న ందున, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పక్కనే మహారాష్ట్ర మావోల కదలికలు అధికంగా ఉండడంతో గోదావరి నది దాటి వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట నిఘా పెట్టాలని ఎస్పీ సూచించారు. అలాగే పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, పోలీసు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా, తమ దృష్టికి తీసుకు రావాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. అనంతరం ఎస్పీ కాళేశ్వరంలోని ఇసుక క్వారీల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఎస్పీ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, కాళేశ్వరం ఎస్పై చక్రపాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ మహిళలకు విజయవంతమైన చికిత్స

**-యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నాగర్జున మాటూరు**

వరంగల్,(ప్రభాతవార్త):




హైటెక్ సిటీ యశోద హాస్పిటల్లో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ మహిళలకు విజయవంతమైన చికిత్స అందించినట్లు యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నాగార్జున మాటూరు తెలిపారు. శుక్రవారం వరంగల్లోని యశోద హాస్పిటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లాకు చెందిన 38 సంవత్సరాల వయసు కలిగిన మహిళ శైలజా దుండి శ్వాసలోభము, కడుపునొప్పి, శరీర నొప్పుల లక్షణాలతో మే 9న హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు. అడ్మిట్ తర్వాత హాస్పిటల్ వైద్య సిబ్బంది అనేక వైద్య పరీక్షల్లో నిర్వహించగా మూత్రపిండాలు, కాలేయము, గుండె పని చేయకపోవడం, మయోకార్డిటిస్ లాంటి సమస్యలతో మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా ఆమెను వెంటనే వెంటిలేటర్ ప్రోన్ వెంటిలేషన్ యాంటి మైక్రోబియల్స్ సపోర్టివ్ కేరన ద్వారా చికిత్స ప్రారంభించి యశోద హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెంషనల్ పుల్మనాలోజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్, యశోద హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్ మల్టీ డిసిప్లినరీ ట్రీట్మెంట్ విధానానికి నాయకత్వం వహించి వైద్య బృందం వారు నెఫ్రాలజీ హెమటాలజీ కార్డియాలజీ గ్యాస్ 2 ఎంట్రాలజీ సంప్రదింపులతో సహ సరైన సంరక్షణ అందించడమే కాక ఇంటావీనస్ యాంట్రీ బయోటిక్స్ సహాయక చర్యలకు అందించామని వైద్యులు తెలిపారు. డాక్టర్ నాగార్జున మాటూరు మాట్లాడుతూ.. యశోద హాస్పిటల్లోని తమ బృందం మల్టీ డిస్కెనరీ విధానాన్ని ఉపయోగించి అసాధారణమైన సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. సత్వర సమన్వయంతో కూడిన వైద్య విధానాల యొక్క ప్రాముఖ్యతను ఈ కేసు సైలెంట్ చేస్తుంది అన్నారు. బహుశా అవయప్రమేయంతో కూడిన స్క్రబ్ టైపాస్ వంటి వ్యాధుల పట్ల ఆరోగ్య సంరక్షణ నిపుణుల నైపుణ్యతకు ఇది నిదర్శనం అన్నారు. శైలజ చికిత్సకు స్పందించడమే కాక స్థిరమైన స్థితిలో అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని, మందులను వినియోగించి సంపూర్ణ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మేనేజర్ ఎస్.నరేష్, అసిస్టెంట్ మేనేజర్ ఏ.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు చెక్

**-పారదర్శకంగా నిబంధనల మేరకు ఇసుక తరలింపు**

**-ప్రతిరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ**

ఏటూరునాగారం రూరల్,(ప్రభాతవార్త):

ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టడం జరిగింది. పూర్తి పాదర్శకంగా నిబంధనల మేరకు ఇసుక తరలింపు జరగనున్నది. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ శబరి ఐపిఎస్ ఆదేశాలతో ఏటూరునాగారం సర్కిల్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఏటూరునాగారం మండలంలో సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ ఆకస్మిక డ్రైవ్ను నిత్యం ప్రతిరోజు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో ఇసుక రవాణా చేయడానికి కావలసిన అనుమతులను పరిశీ లించారు. ముఖ్యంగా వే బిల్స్ ను తనిఖీ జరుగు తుంద న్నారు. అధిక లోడ్తో ప్రయా ణిస్తున్న ఇసుక



లారీలపై చర్యలు తీసుకుననఆరు. అధిక లోడ్ తో గాని, సరి అయిన బిల్స్ లేకుండా ఎవరైన అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారి పైన కేసులు నమోదు చేస్తామని, లారీలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రజావాణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**-కాటారం తహశీల్దార్ నాగరాజు**

**-ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి**

కాటారం, జూన్ 28, ప్రభాతవార్త




సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30గంటల నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాటారం తహశీల్దార్ నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికై కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున మండ లంలోని సంబంధితులు ఇట్టి ప్రజావాణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## దేశానికి పీవీ విశిష్ట సేవలు

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల,జూన్ 28, ప్రభాతవార్త



బహుభాషాకో విదునిగా,ప్రధానిగా పీవీ నరసింహారావు దేశానికి విశిష్ట సేవలు అందించారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.పీవీ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక భాషాల్లో ప్రావీణ్యం సంపాదించిన పీవీ దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడని అన్నారు. సాహితీవేత్తగా, రాజకీయ నాయకుడిగా బహుకోణాల్లో తన ప్రావీణ్యాన్ని నిరూపించు కున్నారన్నారు.దేశానికి ప్రపంచ దేశాల్లో ఎంతో పేరు తెచ్చిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు.విద్యకు ప్రాధాన్యతనిచ్చి,నవోదయ కేంద్రియ విద్యాలయాలు తెచ్చి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. పీవీ చూపిన మార్గదర్శకంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా నడవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పట్టణ, మండల అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, జాఫర్ రిజ్వీ, శ్రీశైలం, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలకు మట్టి

**-అక్రమంగా తరలింపు -పట్టించుకోని అధికారులు**

పరకాల-(ప్రభాతవార్త



మండలం లోని పలు చెరువుల్లోని నల్ల మట్టిని నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. పర్యవేక్షించాల్సి న అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రాత్రి, పగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారు.కొందరి నాయకుల అండ దండలతోనే ఇదంతా కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటుక బట్టీ నిర్వాహకులు నల్లమట్టిని చెరువుల్లో నుంచి తరలించి ఏడాదికి సరిపడా నిలువ చేసుకుంటున్నారు.రోజు ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు.ఒక్కో టిప్పర్ ధర రూ.1500 వరకు ఉంటుంది. పెద్ద పెద్ద జెసిబీల సహాయంతో రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తున్నారు.

## రామప్పను సందర్శించిన టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రసాద్ పనుల పరిశీలన

వెంకటాపూర్, (ప్రభాతవార్త :

యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను తెలంగాణ రాష్ట్ర టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, ఎండీ న్యాలకొండ ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం సందర్శించారు. తదనంతరం ప్రసాద్ పథకంలో చేపడుతున్న ఇంటర్ ప్రిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం అధికారి శివాజీ, టూరిజం అధికారులు సరిత, నాథన్, ఏఈ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన ఆర్జీల సవరణలకు పాట్లు

## మొరాయిస్తున్న ఆన్‌లైన్ సర్వర్

## దరఖాస్తు ఫారాల కొరతతో ఇబ్బందులు

పోచమ్మ మైదాన్, జూన్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తులకు అనూహ్య స్పందన లభించింది. కాగా ఎన్నికల నియమావళి కారణంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, అలాగే దరఖాస్తుల సవరణలకు బ్రేక్ పడిన విషయం తెలిసిందే. కాగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్రాంత పరిధిలోని కేంద్రాల్లో ఆరు గ్యారంటీల నూతన దరఖాస్తులతో పాటు సవరణల కొరకు ఆర్జీలు



స్వీకరించబడుతున్నాయి. ఈ క్రమంలోనే సవరణ కోసం ప్రజలు బారులు తీరుతున్నారు. గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థతో పాటు వరంగల్, హన్మకొండ, ప్రాంతాల్లోని గ్రేటర్ వరంగల్‌కు చెందిన మీ సేవ కేంద్రాలు దరఖాస్తు దారులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం 9 గంటలకే కేంద్రాల వద్ద క్యూలైన్లు కడుతున్నారు. బల్దియా ఏర్పాటు చేసిన కేంద్రాలు జనంతో కిక్కిరిస్తున్నాయి. జీరో కరెంట్ బిల్లు, రాయితీ గ్యాస్ సిలిండర్ లబ్ధి కోసం వేలాది మంది వేచి ఉంటున్నారు. కొన్ని చోట్ల ప్రజా పాలన ఆర్జీల సవరణలు చేసేందుకు కొంతమంది కంప్యూటర్ ఆపరేటర్లు తీవ్ర జాప్యం చేస్తున్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన అధికారిక వెబ్ సైట్లపై పూర్తిగా అవగాహన లేని వారిని నియమించడం పట్ల తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఉర్సు సిఆర్‌సి సెంటర్, వరంగల్ హెడ్ పోస్టాఫీసు, పోచమ్మ మైదాన్, నయాం నగర్, సుబేదారి, మీ-సేవ కేంద్రాల వద్ద సవరణలు ఆలస్యమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అంతర్జాలం సిగ్నల్ సరిగ్గా లేకపోవడంతో దరఖాస్తు దారులు చరవాణులక ఓటిపి నెంబర్లు సకాలంలో రావడం లేదంటున్నారు. గ్రేటర్ నగరంలోని 66 డివిజన్లలో ప్రజాపాలన ఆర్జీలు సుమారు 1.05 లక్షలు వచ్చాయని, ఇందులో 30-35వేల దరఖాస్తుల్లో తప్పులు దొర్లాయని సమాచారం. దీంతో సవరణలకు మరోమారు అవకాశం ఇచ్చారు.

**దరఖాస్తు ఫారాల కొరతతో ఇబ్బందులు**

ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలు ఉన్నాయని, అధికారులు, లేదు.. కొరత ఉందని మీ సేవలో రూ.10 చొప్పున విక్రయిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా గతంలో దరఖాస్తు చేసిన ప్రజాపాలన ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో తెరుచుకోవడం లేదని, కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని మీ సేవ కేంద్రాల ఉద్యోగులు చెబుతున్నారు. దరఖాస్తు ఫారాల కోసం ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కూడా గ్రేటర్ వరంగల్ నగరంలో ఉచితంగా దరఖాస్తు పత్రాలు పంపిణీ చేసిందని అదేవిధంగా మళ్లీ అందించాలని ఇతర పార్టీల నాయకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వంశపారంపర్య అర్చకులను గుర్తించండి

## మంత్రికి వినతి పత్రం అందజేసిన ఆలయ అర్చకులు

## స్పందించిన మంత్రి కొండా సురేఖ

## ఆర్డర్ కాపీ జారీ చేయాలని ఆదేశాలు

పోచమ్మ మైదాన్, జూన్ 28, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని అతి ప్రాచీన ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ గోవింద రాజు స్వామి ఆలయ అర్చకులు కొంతమంది వంశ పారంపర్యంగా స్వామి వారి సేవలకే అంకితమై ఉన్నారు. కాగా స్థానిక నాయకులు కుట్ర పూరితంగానే తర తరాలుగా వంశపారంపర్యంగా సేవలు అందిస్తున్న అర్చకులను పక్కన పెట్టి కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల వారు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ క్రమంలోనే తమకు జరిగిన అన్యాయాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు శుక్రవారం విన్నవించారు. శుక్రవారం హన్మకొండలోని కొండా దంపతుల నివాసంలో మంత్రి సురేఖకు గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వరయోగుల మురళీ కృష్ణ స్వామి, వరయోగుల అరుణ్ స్వామి, వరయోగుల లక్ష్మణ్ స్వామి, వరయోగుల ప్రసాద్ స్వామి మొదలైన అర్చకులు సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ 30 ఏండ్లుగా గోవిందరాజ స్వామి దేవాలయంలో తామంతా స్వామి వారికి ప్రతి రోజు నిత్య కైంకర్యములు, ధూప దీప నైవేద్యములు, పూజలు చేస్తూ భక్తులు ఇచ్చేచ కానుకల ద్వారానే తమ కుటుంబాలు పోషించుకుంటున్నామని, గత టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గోవింద రాజ స్వామి దేవాలయానికి కొత్త పాలక మండలిని ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా వచ్చిన పాలక మండలి వారు దేవస్థానంలో తమతో పాటు కొత్తగా ఆరుగురు అర్చకులను



తాత్కాలికంగా నియమించి స్వామి వారి సేవలో పాల్గొనవలసిందిగా ఆదేశించారు. అనంతరం పాలకవర్గం నియమించిన అర్చకులు దేవాలయంలో పూజా కార్యక్రమాలు సరిగ్గా నిర్వహించక పోవడంతో పాటు మద్యం సేవించి ఆలయంలో ప్రవేశించి ఆలయ పవిత్రతకు భంగం కలిగించారని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక రాజకీయ నాయకులు ప్రోద్భలంతో భక్తుల నుంచి దేవాలయ అభివృద్ధి పేరిట లక్షల రూపాయలు దండుకున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా స్వామి వారికి కైంకర్యాలను అపవిత్రం చేస్తూ ఆలయ అభివృద్ధికి అడ్డు పడుతూ వంశపారంపర్య స్వామి వారి అర్చకులమని కూడా చూడకుండా తమపై దౌర్జన్యం చేస్తూ ధర్మ విరుద్ధంగా మమ్ములను ఆలయ ప్రవేశం చేయకుండా ఆటంక పరుస్తున్నారని విన్నవించారు. ఇందుకు మంత్రి సురేఖ వెంటనే స్పందించి దేవాదాయ శాఖ ఏసికి చరవాణి ద్వారా కొత్త పాలకవర్గం వారు నియమించిన అర్చకులను తొలగించాల్సిందిగా ఆదేశించారు. 30 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న పాత అర్చకులకు ఆరనదర్ కాపీ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అనంతరం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏసి స్పందిస్తూ అతి త్వరలోనే ఈవో ద్వారా దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు ఆర్డర్ కాపీ అందిస్తామని హామీ ఇచ్చారు.

## నలుగురు కానిస్టేబుళ్లకు పదోన్నతి

వరంగల్,ప్రభాతవార్త:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న నలుగురు కానిస్టేబుళ్ల కుమారస్వామి, యాకాంబరం, రాంప్రసాద్, రాజేష్‌లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గత రాత్రి ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లు శుక్రవారం వరంగల్ పోలీస్ పోలీస్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోగా పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన కానిస్టేబుళ్ల భుజాలపై హెడ్ కానిస్టేబుల్ పట్టీలను అలంకరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. పదోన్నతితో పాటు బాధ్యతలు పెరుగుతాయని, నిరంతరం బాధితులకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని పోలీస్ కమీషనర్ సూచించారు.






## ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### -సివిల్ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిని ఆయన శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిని కలియతిరిగి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, జనరల్ వార్డ్, క్యాజువాలిటీ, ఆరోగ్య మిత్ర, ఎక్స్ రే, లేబర్ రూమ్, లాంటి గదులను సందర్శించారు. ఆస్పత్రి నిర్వాహణపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సూప రిండెంట్ డాక్టర్ జీడి తిరుపతి, వైద్యులు శ్రీకాంత్, వింధ్య లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసు పత్రిలోని సమ స్యలు, చేపట్టవలసిన అభి వృద్ధి కార్య క్రమాలపై చర్చించినట్లు తెలిసింది. కలెక్టర్ వెంట ఎంపీడీవో జ యశ్రీ, తాహసిల్దార్ ఎం.డి ఖాజా మొహియుద్దీన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## సికెఎం కళాశాలలో అతిధి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులు

పోచమ్మ మైదాన్, జూన్ 28, ప్రభాతవార్త

కళాశాల విద్యాశాఖ కమిషనర్, తెలంగాణ వారి ఉత్తర్వుల ప్రకారం సికెఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల, వరంగల్‌లో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపకుల పోస్టులు నింపేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఎకనామిక్స్-1, హిస్టరీ-1, పొలిటికల్ సైన్సు -1, తెలుగు-1, కెమిస్ట్రీ-1, కామర్సు-2, గణితం-1, ఫిజిక్స్-1, కంప్యూటర్ సైన్సు అండ్ అప్లికేషన్స్-1, బోటనీ-1 మొత్తం 11 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పైన తెలిపిన పోస్టులు యుజిసి నిబంధనల ప్రకారం పిజిలో 55 శాతం (ఎస్‌సి, ఎస్‌టి వారికి 50 శాతం) మార్కులు, నెట్, సెట్, స్లెట్, పిహెచ్‌డి అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు జులై 1 తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్వ్యూలు జులై 2వ తేదీ ఉదయం 10.30 గంటలకు సికెఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల, వరంగల్‌లో జరపబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## వరంగల్ సిపిని కలిసిన వెస్ జోన్ నూతన డీసీపీ

వరంగల్,ప్రభాతవార్త:

ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ నూతన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాజ మహేంద్ర నాయక్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు వెస్ట్ జోన్ పరిధిలో శాంతి భద్రతలు ఇతర విషయాలపై చర్చించుకున్నారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈవో దిష్టిబొమ్మ దగ్ధం

జనగామ టౌన్, జూన్ 28 (ప్రభాతవార్త) : జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం డీఈవో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ జనగామ డీఈవో ప్రైవేటు పాఠశాలలకు మద్దతుగా ఉన్నాడని ఆరోపించారు. జనగామలోని ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నా కూడా చర్యలు తీసుకోవడం లేదన్నారు. డీఈవోకు సమస్యలపై వినతిపత్రం ఇచ్చినప్పటికీ మాటల వరకే



నోటీసులు పంపుతాను అని చెప్పడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలకు ఏ ఒక్కసారి కూడా తనిఖీలు చేయలేదని ఆరోపించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల పేరుతో ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల డీఈవో కార్యాలయాన్ని పెద్దఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. గుంటుపల్లి కార్తిక్, దొంగోడి వంశీ, దేవులపల్లి నితీష్, అరవింద్, అరుణ్, వీరేందర్, మహేందర్, ఉదయ్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## లీడింగ్ ఫైర్‌మాన్ శ్యాంసుందర్‌కు ఉత్తమ సేవా పురస్కారం

పాలకుర్తి, జూన్ 28 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలోని అగ్నిమాపకకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న లీడింగ్ ఫైర్ మాన్ శ్యాంసుందర్‌కు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్ఎఫ్ఓ శ్రీరాములు, సిబ్బంది శ్యాంసుందర్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన శ్యాంసుందర్ సేవలను సిబ్బంది కొనియాడారు. లీడింగ్ ఫైర్‌మాన్, పి.కిరణ్‌కుమార్, సిబ్బంది అశోక్, వెకంటేశ్, నరసింహ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నూతన పార్టీకార్యాలయం ప్రారంభించిన మాజీమంత్రి

పాలకుర్తి, జూన్ 28 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలోని నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కార్యకర్తల బలం ప్రజల మద్దతుతో అజేయమైన రాజకీయ శక్తిగా ఎదిగింది బీఆర్ఎస్‌పార్టీ అని, కారు చీకట్ల నుంచి వెలుగు జిలుగుల తెలంగాణ బీఆర్ఎస్ పార్టీతోనే సాకారం చేసుకున్నామన్నారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, గ్రామాల్లో కార్యకర్తలు కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నో రాజకీయ పార్టీలను చూసిన కేసీఆర్ విజన్‌గల నాయకుడు అన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని కేసులుపెట్టినా ఎదుర్కొన్నామన్నారు. ఆరు గ్యారంటీలు ఒక బోగస్ అని గ్రామాల్లో కార్యకర్తలు మిలిటెంట్ యూనిట్‌గా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఇజిల్లా పార్టీ నాయకులు పల్లె సుందరంరెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు పాము శ్రీను, పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్‌రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనాయకులు, సోషల్‌మీడియా , యువజన నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపుకు 18మంది హాజరు

జనగామ టౌన్, జూన్ 28 (ప్రభాతవార్త) : జనగామ జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ, జనగామ ప్రభుత్వ జనరల్ హాస్పటల్ ఆధ్వర్యంలో శుక్రవారం దృష్టిలోపం, వికలాంగులు సందరం క్యాంపు జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించినట్లు సదరం విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డి.వినీత తెలిపారు. మీసేవలో స్లాట్ బుకింగ్ 25మందికి 20మంది బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులో సదరం క్యాంపుకు 18మంది హాజరు కాగా వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కంటివైద్య నిపుణులు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.వసంత, అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ సిహెచ్.సృజన్‌కుమార్, డాక్టర్ బి.తేజశ్రీ, డాక్టర్ నాగిణి, డా.జి.శ్రీనాథ్, డాక్టర్ ఉమాదేవి, జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ సిబ్బంది, సదరం విభాగం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కె.రవిందర్, అడ్మిన్ అసిస్టెంట్ ఎం.రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ ఎస్.భవాని తదితరులు పాల్గొన్నారు.



## పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

తరిగొప్పుల, జూన్ 28 (ప్రభాతవార్త) :



జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం బహుముఖ ప్రజ్ఞాశాలి, దివంగత భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వరంగల్ డీసీసీ ఉమ్మడి నర్మెట పాక్స్ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సిరిగిరి దాసు, పింగిలి ఇంద్రారెడ్డి, ఎర్రవెల్లి పోషయ్య, కొయ్యడ రాజు, యూత్ అధ్యక్షుడు అర్జుల అరుణ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పందుగ కనకయ్య, సీనియర్ నాయకులు బృంగి శివకుమార్, దామెర లూకా, దామెర థామస్, మామిడాల కొమురెల్లి, ఎర్రవెల్లి డానెల్, సుంకరి యాదగిరి, సృజన్, దామెర మైఖెల్, ఉదయ్‌కిరణ్, దామె బంటి తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మ మృతిపట్ల ఎమ్మెల్యే రాజయ్య, సింగపురం ఇందిర సంతాపం

రఘునాథపల్లి, జూన్ 28 (ప్రభాతవార్త) :



రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామానికిచెందిన తిప్పారపు జయమ్మ శుక్రవారం మృతిచెందగా ఆమె మరణ వార్త తెలుసుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర గ్రామంలోగల మృతురాలు స్వగృహానికి చేరుకొని ఆమె భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీఎమ్మెల్యే రాజయ్య జయమ్మ కుటుంబంతో తనకు ఉన్న సన్నిహిత్యాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

## నాగారం గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సం

నెక్కొండ, జూన్ 28, (ప్రభాతవార్త) మండలంలోని నాగారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టా మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఫ్లోర్‌లీడర్ పెద్దిస్వప్న సుదర్శన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంటుక సోమయ్య, శీలం వెంకన్న, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

పాలకుర్తి, జూన్ 28 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం భారతరత్న అవార్డు గ్రహీత, బహుభాషా కోవిదుడు దేశ ప్రధానిగా ఆర్థికసంస్కరణలు, భూ గరిష్ట చట్టం తెచ్చి ప్రజలను అభివృద్ధి పథంలో నిలిపిన పాములపర్తి వెంకట నరసింహారావు 103వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆయన చిత్రపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, బీసీసెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, పన్నీరు వెంకన్న, పోగుశ్రీనివాస్, బత్తిని అశోక్, సోమ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి చీమల నాగరాజు

రఘునాథపల్లి, జూన్ 28 (ప్రభాతవార్త) :



భారతీయ జనతా యువమోర్చ జనగామ జిల్లా సంస్థగత నిర్మాణంలో భాగంగా బీజేవైఎం జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు జంగా రాజ వెంకటనర్సింహారెడ్డి ప్రకటించారు. ఈసందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నాయకునిగా ఎన్నో ఉద్యమాలు చేసి నిరుపేద విద్యార్థుల పక్షాన కొట్లాడి పోలీస్‌కేసులను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి చీమల నాగరాజు అని అన్నారు. అదేవిధంగా ప్రజల పక్షాన పోరాడుతూ బీజేవైఎం బలోపేతానికి కృషిచేయాలని నాగరాజును బీజేవైఎం అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా చీమల నాగరాజు మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకానికి బాధ్యతాయుతంగా పనిచేస్తానని, తన నియామకానికి సహకరించిన పార్టీపెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా పీవీ నరసింహారావు జయంతి

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త

పీవీ నరసింహారావు జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మన మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా లక్నేపల్లి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ కుమార్ లక్నేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలోని అశోక్ నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి సూదుల మహేందర్, లక్నేపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గొడిశాల సురేష్, మాజీ వార్డు మెంబర్లు బారపాక నవీన్, గాదం రాజ్ కుమార్, సీనియర్ నాయకులు ఒర్రంకి వెంకటేశ్వర్లు, కత్తి రాజు, బండి కట్టయ్య, గొటపర్తి రమేష్, పస్తం మల్లూరు, గన్న నరేష్, పత్తి సమ్మయ్య, సల్వాజి విష్ణు, లక్కాకుల రాజు, కత్తి వేణు, బోజే రాము, బుర్ర అప్పారావు, నెలకుర్తి సుబ్బారావు, భోజ మొగిలి,



బారపాక సతీష్, గొడిశాల క్రాంతి కుమార్ సూదుల సుమన్, గాదం సనీల్, తూర్పాటి మునీందర్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...:పీవీ నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలోని పివి స్మారక మందిరంలో ఉన్న వారి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా శనివారం ఇక్కడికి వచ్చి వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పీవీ నరసింహారావ సేవలను గుర్తించలేదన్నారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిండు శాసనసభలో పివి నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. తర్వాత ప్రధానమంత్రి మోదీ పివి నరసింహారావుకి భారతరత్న ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా నాయకుడు బ్రతికున్న, చనిపోయిన వారి చేసిన సేవలను గుర్తించుకోవాలన్నారు. ఓడిసిఎంఎస్ చైర్మన్, మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసి, నర్సంపేట ఏఎంసీ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్, కౌన్సిలర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పట్టణ కమిటీ బాధ్యులు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## పలువురికి మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

ఖానాపురం, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలో పలువురు కార్యకర్తల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఖానాపురం మండల సీనియర్ నాయకులు చదలవాడ బసవ కుమార్‌ని పరామర్శించారు. అనంతరం అనారోగ్యంతో మరణించిన ఖానాపూర్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కుందనపల్లి వీరన్న తల్లి కుందనపల్లి సోమక్క మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఓడీసీఎంఎస్ చైర్మన్, ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, నర్సంపేట, ఏఎంసీ మాజీ చైర్మన్, ఎంపిటిసి, మాజీ సర్పంచ్, క్లస్టర్ బాధ్యులు తదితరులు ఉన్నారు.

## బీఎస్సిలో గెస్ట్ ఫాకల్టీ నియమకానికి ఇంటర్వ్యూ

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో బిజెడ్‌సి(డైరీ సైన్స్)లో గెస్ట్ ఫ్యాకల్టీ (01) నియామానికి తెలంగాణ విద్యాశాఖా కమీషనర్ వారు అనుమతి ఇవ్వారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని కళాశాలలో 29.06.2024 శనివారం ఉదయం 10.00గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. యూజీసీ నిబంధన ప్రకారం సంబంధిత సబ్జెక్టులోని పీజీలో 55% (ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50%) మార్కులు కల్గిఉండాలని మరియు పిహెచ్‌డి, నెట్, సెట్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో ఇటీవల మరణించిన పలువురు కార్యకర్తల కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రిటైర్డ్ ఎంఈఓ కడారి సత్యనారాయణ సతీమణి కడారి ఇందిరా మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మరణించిన 13వ వార్డు పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ఎస్ఆర్ఐ విభాగానికి చెందిన పిన్నా భాస్కర్ నాయనమ్మ పిన్నా సుశీల మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి చిత్రపటం ముందు నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో ఓడిసిఎంఎస్ చైర్మన్, పట్టణ, ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, కౌన్సిలర్లు, పట్టణ కమిటీ బాధ్యులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన నాయకులు

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పలువురు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పూరిజగన్నాథ్, కలకత్తా కాళీమాత ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మోటం రవికుమార్, పదో వార్డు ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి డిష్‌బాబా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాడెం నాగేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శులు ఉన్నారు.



## మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఓదెల మల్లయ్య బాధ్యతల స్వీకరణ

దుగ్గొండి, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఓదెల మల్లయ్య బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. గతంలో పనిచేసిన ప్రిన్సిపాల్‌గా కూరోజు దేవేందర్ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుడిగా విధులు చేపట్టారు. కమలాపురంలోని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారన్నారు. మల్లయ్య పదోన్నతిపై శుక్రవారం బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా నిరంతరం కృషి చేస్తామన్నారు. గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం శ్రమిస్తామన్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌ను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, బషీర్, శోభారాణి, కోటి తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రపల్లి గ్రామంలో రైల్వే అండర్ బ్రిడ్జి పనులను అడ్డుకున్న గ్రామ రైతులు

నెక్కొండ, జూన్ 28, ప్రభాతవార్త



గుండ్రపల్లి గ్రామంలో రైల్వే గేటు సమీపంలో చేస్తున్న అండర్ బ్రిడ్జి పనులను గ్రామ రైతులు అడ్డుకున్నారు. రైతులు తమ వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లడానికి కాంట్రాక్టర్ ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయకుండా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు చేస్తున్నారన్నారు. సెప్టెంబర్ నెలలో 4 నెలలో పనులను పూర్తి చేస్తామని ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయకుండా పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టరన ఇప్పుడు 10 నెలల గడిచిన పనులు పూర్తి చేయలేదని వారు ఆరోపించారు. దీంతో వ్యవసాయ పనుల కోసం పొలాల వద్దకు వెళ్లని పరిస్థితి ఉందని అధికారులు స్పందించి ప్రత్యామ్నాయక మర్గాన్ని ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ రైతులు సుమారు 20మంది కాంట్రాక్టర్‌తో వాగ్వాదానికి దిగి పనులను అడ్డుకున్నారు. ఫోన్‌లైన్‌లో రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. సుమారు 400 ఎకరాలకు వెళ్లకుండా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.

## మొక్కలు నాటి ప్రకృతిని కాపాడి భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలి

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త



మొక్కలు నాటి ప్రకృతిని కాపాడి భావి తరాలకు మంచి భవిష్యత్తును అందించాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు, సామాజిక సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని స్వయంకృషి సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రపంచ వృక్ష దినోత్సవం జూన్ 28 సందర్భంగా స్వయంకృషి సంస్థ నిర్వాహకులు, సామాజిక సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ మామిడి మరియు జామ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి సంరక్షించి వృక్షాల, అడవుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి ప్రకృతిని కాపాడి భావి తరాలకు మంచి భవిష్యత్తును అందించుటకు మన వంతు కర్తవ్యం నిర్వహించాలని కోరారు. వాతావరణ సమతుల్యత కొరకు, వివిధ రకాల కాలుష్యాల నివారణకు మొక్కలు నాటి అడవులను అభివృద్ధి చేయడమే అని గుర్తించాలి అన్నారు. ప్రజలందరూ మొక్కలు పెంచడం ఒక ఉద్యమ స్ఫూర్తితో నిరంతరం కొనసాగించాలని కోరారు. వాతావరణ మార్పులకు, వర్షాభావ పరిస్థితులకు వృక్షాలు, అడవులు నశించడమే కారణం అని తెలిపారు. పర్యావరణ హితంగా జీవిస్తూ పర్యావరణ పరిరక్షణ కొరకు అందరూ పాటుపడాలని కోరారు.

## రాజుపేటలో పట్టపగలే చోరీ

నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలోని రాజుపేట గ్రామంలో పట్టపగలే శుక్రవారం మధ్యాహ్నం చోరీ జరిగింది నర్సంపేట నుంచి మల్లంపల్లికి వెళ్లే జాతీయ రహదారి పక్కన రాజుపేట గ్రామానికి చెందిన తండా మాధవి జగదీష్‌లు నివసిస్తున్నారు. వృత్తిరీత్య వీరు జగిత్యాల జిల్లా మల్లాపూర్‌కు పోగా గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి గడ్డపారతో తాలాన్ని పగులగొట్టాడు. ఇంట్లో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.30 నగదు, బంగారం అపహరించుకొని గోడ దూకి వెళ్లాడని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# బొగ్గు బ్లాకుల వేలం పాటలను రద్దు చేయాలి

భూపాలపల్లి, జూన్28, (ప్రభాతవార్త)

కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడి ప్రభుత్వం దేశంలోని బొగ్గు బ్లాకులను వేలం పాటలను చేపట్టిందని, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించే అట్టి వేలం పాటలను రద్దు చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఖాతాల రాజు భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ రియాజ్ అహ్మద్, కో కన్వీనర్ కృష్ణ, పోచమల్లు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిని బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ స్థాయి కంపెనీలాగా చూడకూడదని, దాని వెనకాల లక్షలాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని అన్నారు. విభజన హామీల్లో భాగంగా బీజేపీ ప్రభుత్వం



సింగరేణికి సహకరిస్తామని చెప్పడం జరిగిందని, బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదన్నారు. సింగరేణి సంస్థకు ఆర్థికంగా సహకరించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి ఖర్చు పెట్టుకొని టేక్ ఓవర్ చేస్తున్న బ్లాకులను సింగరేణికి ఇవ్వాలని, శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలన్నారు. నూతన గనుల అనుమతులన్ని కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉన్నాయని వాటిని అనుమతించాలని డిమాండ్ చేశారు. మరిన్ని నూతన ప్రాజెక్టులు రాకుంటే 2030 వరకు సింగరేణి పరిశ్రమ మూతపడే అవకాశం ఉన్నందున దీంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుండి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సింగరేణి పరిరక్షణకు తన వంతు సహకారం అందించాలని సూచించారు. సింగరేణిలో బ్లాకుల వేలంను ఆపని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో నాయకులు జక్కుల నారాయణ, నీరటి రాజన్న, నరేష్, దేవి సత్యం, జూపల్లి మల్లేష్, దాసరి జనార్దన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, అలీ, రాళ్లబండి బాపు, శ్రీధర్, చంద్రశేఖర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## జీఎంకు వినతి పత్రం అందజేసిన రిటైర్డ్ కార్మికులు

భూపాలపల్లి, జూన్28, (ప్రభాతవార్త)



భూపాలపల్లి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గుండెటి సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండెటి సమ్మయ్య మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డులో రిటైర్డ్ అయిన కార్మికులకు బేసిక్ ప్రకారంగా పెన్షన్ రివైజ్ చేస్తామని ప్రకటించటంతో మూడు మాసాల క్రితం ధరఖాస్తు చేసుకోవటం జరిగిందన్నారు. ఇంత వరకు పెన్షన్ రివైజ్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బేసిక్ ప్రకారం వెంటనే పెన్షన్ పెంచి ఆర్డర్ కాపీలను అందజేయాలని కోరారు. అదే విధంగా ఏరియర్స్‌ను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్ల రాజిరెడ్డి, కొండపాక సాంబయ్య, కొలిపాక నర్సింగరావు, నలువాల రాజయ్య, పోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

-మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల,జూన్ 28, (ప్రభాతవార్త)



సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారుల పాలనతో గ్రామాలు అస్తవ్యస్థంగా తయారయ్యాయన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామ సర్పంచ్‌లు లేక గ్రామీణ ప్రాంత పాలన వ్యవస్థ గాడి తప్పిందని, అధికారుల పాలనలో అన్ని అవస్థలే ఉన్నాయన్నారు. సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సి నిధులు నిలిచిపోయాయని, ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు గత ఆరు నెలలుగా నిధులు విడుదల చేయకపోవడంతో సఫాయి కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే నీటి కొరత, కరెంట్ కొరత గ్రామాలు శుభ్రపరచలో నిర్లక్ష్యం వీటివల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారా, నిర్వహించరా లనేది రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఇప్పటి వరకు చాలా కోల్పోయాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అవసరాల దృష్ట్యా గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు మంజూరు చేసి గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక అధికారులు పాలన ఎలా ఉందో పర్యవేక్షణ చేయాల్సి నటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో మాజీ ఎమ్మెల్యే ఎంసీఆర్‌సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రేడ్డి జన్మదిన వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి నివాసంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి అనంతరం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, ఎంసిఆర్‌సి మేనేజర్ ముర్పాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కేతురు లక్ష్మారెడ్డిర, మంగ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 103వ పివి జయంతి

-పీవీ రాజకీయ చతురతే స్ఫూర్తి: మంత్రి పొన్నం

-కేసీఆర్ జైలుకు పంపడం వల్లనే పీవీ చరిత్ర చదివా: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

-పీవీ ఆలోచన విధానమే భారత్‌కు గుర్తింపు: రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



పీ.వీ. స్వగ్రామ వంగరలో 103వ జయంతి ఉత్సవాలు పివి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పివి మదోన్మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పీవీ జయంతి కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై పివి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. రాజకీయ గురువులైన పీవీతోపాటు ఎంఎస్ఆర్, షొక్క రావు స్ఫూర్తితో ఎన్ఎస్‌యుఐలో స్టూడెంట్ లీడర్ నుండి ఎంపీగా, తెలంగాణ రాష్ట్ర మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన మేలు నన్ను అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపడమే అని, జైల్లో ఉన్నప్పుడు పివి రచించిన పుస్తకాలు చదివానని, ఆలోచన విధానం మారిందని అన్నారు. మాజీ ఎంపీ రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికంగా నీచ స్థితిలో ఉన్నప్పుడు నిలువ ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి ప్రమాదంలో ఉన్న మైనార్టీ ప్రభుత్వాన్ని తన ఆలోచన విధానంతో మౌనమునిగా ఉండి దేశాన్ని రక్షించి ప్రపంచంలోనే గుర్తింపు పొందడానికి పీవీ ఆలోచన విధానమే నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, పీవీ శరత్ రావు, ఏసీపీ తిరుమలరావు, ఎంపీడీవో వెంకటేష్, ఎమ్మార్వో ప్రవీణ్, వైస్ ఎంపీపీ ఏజ్రా మంజుల రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లూరి రజిత, ప్రొఫెసర్ వెంకటనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఏబివిపి నాయకులు

భూపాలపల్లి, జూన్28, (ప్రభాతవార్త)



ఏబివిపి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నక్క శివాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల విద్యారంగం పట్ల నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. విద్యా హక్కు చట్టంను నీరుకార్చే విధంగా కార్పోరేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతుందని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, మెగా డీఎస్సీని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరుణ్, రాజబాబు, అఖిల్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పరకాల, జూన్ 28, (ప్రభాతవార్త)

పరకాల మండలం పైడిపల్లి, లక్ష్మీపురం గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బొచ్చు జనార్దన్, కొండి బన్నీ, మునిగాల ఆగమ్మ, మంగలపల్లి శైలజ కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో గాంధీకి ఇంతటి ఘోర అవమానమా

**-విగ్రహం చుట్టూ చెత్త, మురుగునీరు**

**-పాలకులు, అధికారులకు ఎవరికి పట్టింపులేదా**

*మహబూబాబాద్,జూన్28,ప్రభాతవార్త*





మున్సిపాలిటి పరిధిలోని స్థానిక గాంధీపార్కులో ఉన్న మహాత్ముని విగ్రహం ఆవరణలో అపరిశుభ్రత తాండవిస్తున్నా పట్టించుకున్న నాదుడే కరువైయ్యారు. ఇటీవల వర్షాలు కురువడంతో విగ్రహం ఎదుట అంతా చెత్తాచెదారం పెరుకపోయింది. విగ్రహం ఎదుట మురుగు నీరు నిల్వడంతో అటువైపు వెళ్లాలంటేనే భయంకరంగా ఉంది. కేవలం గాంధీ జయంతి, వర్దంతి రోజుల్లో మాత్రమే శుభ్రం చేసి మమా అనిపించి ఆ తర్వాత అటువైపు వెళ్లే వారే ఎవరు కనిపించరు. నిత్యం జిల్లా అధికారులు, పాలకులు, మున్సిపల్ అధికారులు ఆ విగ్రహం ఎదుట నుండే సమీపంలోని రైల్వేస్టేషన్‌కు వెళ్తుంటారు కాని ఆ విగ్రహం వైపు కనీసం కన్నెత్తికూడా చూడకుండా ఉంటున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏ విగ్రహం ఎటుపోతే మాకేంటి అన్నట్లుగా అధికారులు తీరు ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన గాందీకి ఇదేనా మనం ఇచ్చే గౌరవం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. నేడు మనం సుఖసంతోషాలతో ఉంటున్నామంటే అది ఆ మహాత్ముని చలువే అని మరిచిపోవద్దని గాందేయవాదులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మహాత్ముని విగ్రహం ఎదుట శుభ్రం చేసి మహాత్మున్ని గౌరవించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల



## కళాకారులను గుర్తించాలి

**-ప్రజానాట్యమండలి నిర్మాణ బాద్యులు సోమయ్య**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్28,ప్రభాతవార్త*



కళాకారులను గుర్తించి వారి యొక్క హక్కుల సాదనకై పోరాడాలని ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా నిర్మాణ బాధ్యులు సూర్నపు సోమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీలో జరిగిన అలువాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నిర్మాణం కోసం కళాకారులు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కళాకారులను విస్మరించారన్నారు. వారు నమ్ముకొని జీవిస్తున్న వృత్తి కళలైన సిందు యక్షగానం, బుర్రకథ, ఒగ్గుకథ, కోలాటం వివిధ కళాకారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద కళాకారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూలై 12,13,14 తేదీలలో ప్రజానాట్యమండలి రాజకీయ శిక్షణ తరగతులను ఖమ్మంలోని నిర్వహిస్తున్నామని కళాకారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జంగం ఉప్పలయ్య, మచ్చ వెంకన్న, మాంకాల హరిత, మన్నెం మల్లేష్, రాజు, నాగేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి టెక్నోస్కూల్‌ను తనిఖీ చేసిన ఎంఈవో

*బయ్యారం,జూన్28,ప్రభాతవార్త*



మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంధంపల్లి గ్రామంలో ఉన్న శ్రీగాయత్రి టెక్నోస్కూల్‌ను శుక్రవారం మండల విద్యాధికారి పూల్‌చంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల అనుమతి, విద్యార్థుల ప్రవేశాలు, పాఠశాలలో మౌళిక వసతులు, బోధన సిబ్బంది, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పాఠశాల గత మూడు సంవత్సరాల నుండి మూతపడి ఉండి ఈ విద్యాసంవత్సరం నుండి పాఠశాల పునప్రారంభించిన సందర్భంగా పాఠశాలను తనిఖీ చేయాల్సి వచ్చినట్లు తెలిపారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

*మరిపెడ,జూన్28,ప్రభాతవార్త*



విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తించి లభిస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త సందు మురళి అన్నారు. శుక్రవారం మండలంలోని చిల్లంచర్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9,10తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులన్నారు. విద్యార్థులకు చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గాలను ఎంచుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఎం.జయ, ఉపాద్యాయులు కవిత, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, హరిశంకర్, భాస్కర్ కన్నా, రవీంద్రకుమార్, యాకయ్య, రహిమున్నిసాబేగం తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరిపెడ మండల సర్వసభ్య సమావేశం

*మరిపెడ,జూన్28,ప్రభాతవార్త*

మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహించనున్నట్లు ఎంపిడివో గద్దె రేవతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశమందిరంలో ఉదయం 10.30గంటలకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుగులోతు అరుణరాంబాబు అధ్యక్షతన జరుగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ హాజరవనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని అధికారులు తమ మూడు నెలల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## విద్యావ్యవస్థకు తూట్లు.. కార్పోరేట్ వ్యవస్థకు కోట్లు

**-పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా ప్రైవేట్ విద్య**

**-పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవెందర్**

*బయ్యారం,జూన్28,ప్రభాతవార్త*



నేటి విద్యావ్యవస్థ కార్పోరేట్ శక్తులకు కోట్లు కుమ్మరించే వరంగా మారిందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో జోరుగా ప్రైవేట్ విద్యా వ్యాపారం సాగుతుందని అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సర్కారు మారినా విద్యావ్యవస్థ మాత్రం మారలేదన్నారు. పేద, మద్య తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలు ఆశలు చూపించి అడ్మిషన్ చేస్తూ కోట్లు గడిస్తున్నారని ఆరోపించాడు. అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పోరేట్ విద్యావ్యవస్థకు వత్తాసుపలుకుతున్న డిఈవో రామారావును తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా పీవీ నర్సింహరావు జయంతి

*పర్వతగిరి, జూన్ 14, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నర్సింహరావు 103వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, భారతదేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి ప్రగతి బాటలో నడిపించిన గొప్ప వ్యక్తి పి.వి.నరసింహరావు అని అన్నారు. ఒక్క తెలుగు వ్యక్తిగా భారత ప్రధాని పదవిని అధిరోహించిన ఘనత పీవీకే దక్కిందని బహుబాషా వేత్తగా పేరుగాంచిన ఆయన తెలుగులో హిందీ, ఇంగ్లీష్, ఉర్దు, మరాఠి, సంస్కృతం, తమిళం, కన్నడ బాషల్లో కూడా ప్రావీణ్యం సంపాదించిన గొప్ప వ్యక్తి నరసింహరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ అధయక్షులు కూసం రాంచందర్, దారం పూర్ణచందర్, కొమ్ము రమేష్, భాస్కర్, కిషన్, ముదురుకోళ్ల రమేష్, రాజు, వెంకన్న, కుమారస్వామి, సావిత్రి, సుల్తానా, పోకల శంకర్, వంగసాయి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*మహబూబాబాద్,జూన్28,ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని కొండపల్లిగోపాల్‌రావునగర్ కాలనీ, అర్బన్ హెల్త్‌సెంటర్ పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి దోమల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించామన్నారు. నీటితొట్టిలో ఉన్న లార్వాను డిస్కార్డు చేసి పారబోయడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో కీటకజనిత వ్యాదులైన మలేరియా, చికెన్ గునియా, డెంగు, ఫైలేరియా వ్యాదులు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, కెవి రాజు, పురుషోత్తం, హెల్త్ ఎడ్యుకేటర్స్ అశ్విని, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి సప్లమెంటరీ పరీక్షల ఫలితాలు వెల్లడి

*మహబూబాబాద్ రూరల్,జూన్28,ప్రభాతవార్త*

పదొవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సంబందించిన ఫలితాలు శుక్రవారం విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు తెలిపారు. జిల్లాలో 527మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 400మంది ఉత్తీర్ణులైయ్యారని 75.90శాతం ఉత్తీర్ణతశాతం నమోదైనట్లు తెలిపారు. రీకౌంటింగ్ కొరకు ప్రతి సబ్జెక్టుకు రూ.500చలానా డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ హైద్రాబాద్‌కు ఈ నెల 8వ తేదిలోపు స్వయంగా కాని, పోస్టుద్వారా కాని పంపాలన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ఎసిజిఈ మందుల శ్రీరాములుతో కలసి అభినందించారు.

# దేశఖ్యాతిని చాటిన మహానేత పివి

తొర్రూరు, జూన్ 28, ప్రభాతవార్త

తెలుగు నేలమీద పుట్టి దేశఖ్యాతిని చాటిన మహానేత పివి నరసింహారావు అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాయలంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంతోష్, రాజశేఖర్ లు మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలకు బీజం వేసిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని కొనియాడారు. ఆయన దేశ్యానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో భారతదేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఎన్నో పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు. దివాలా స్థాయికి చేరుకున్న దేశ ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించేందుకు ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చారని, ఆ



సంస్కరణలను పర్యవసానంగానే తర్వాతి కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని గుర్తు చేశారు. అందుకే పీవీ నరసింహారావు గారిని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా అందరూ కొనియాడుతుంటారన్నారు. సహజసిద్ధంగా ఉన్న తెలివితేటలు, కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో పనిచేసిన అపారమైన అనుభవం వెరసి, మైనార్టీ ప్రభుత్వంలోనూ పూర్తికాలం ప్రధానమంత్రిగా సేవలందించగలిగారని, ఐదేళ్ళ పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రులలో నెహ్రూ, గాంధీ కుటుంబేతర మొదటి వ్యక్తి పీవీ నరసింహారావునే అని గుర్తు చేశారు. మైనార్టీ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తూ కూడా, ఇది సాధించడం పీవీగారి రాజనీతికి, చాకచక్యానికి నిదర్శనమ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, ధరావత్ సోమన్న, వెంకట్‌రెడ్డి, మహేందర్, హపావత్ సురేష్, వెన్నెం సోమిరెడ్డి, బిజ్జాల అనిల్, రోహిన్, వెంకన్న, శీలం హరిత, మహేశ్వరి, నడిగడ్డ మధు నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

చిన్నగూడూరు, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆకస్మికంగా సందర్శించారు. గత సంవత్సరం పదొవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా ఈ యోడాది కూడా వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఏకరూప దుస్తుల పంపిణీ, ఉచిత నోట్‌పుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నర్సింహులపేట ఎంఈవో రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గెస్టు లెక్చరల్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

తొర్రూరు, జూన్ 28, ప్రభాతవార్త

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామనికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.బొలగాని రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలిటికల్ సైన్స్-1, డెయిరీ సైన్స్-1, సెరికల్చర్-1, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ లో-1, పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ లో ఓసి, బిసి లకు 55 శాతం, ఎస్, ఎస్‌టి లకు 50 శాతం, మార్కులు కలిగి ఉండాలన్నారు. సెట్, నెట్, పిఎచ్‌డి తో పాటు బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను జులై 02 తేదీ సాయంత్రం 4:30 గంటలలోపు కళాశాలలో అందించాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనలు అనుసరించి ఎంపిక జరుగుందని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ టి.అమరేందర్ రెడ్డి ఫోన్ నెంబర్ 9542110611 లో సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : డిఈఓ

నర్సింహులపేట, జూన్ 28, ప్రభాతవార్త

ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజన వసతి కల్పించడం జరుగుతుందని డిఈఓ రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో ప్రార్థనకు హాజరైె విద్యార్థులకు విలువైన సందేశాన్ని అందించి, 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధనను వివరించిన అనంతరం మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలల్లో ఉంటున్న వసతులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులతో పాటు సంక్షేమాలను అందిస్తుందన్నారు. విద్యార్థులకు 10వ తరగతి తొలి మెట్టులాంటిదన్నారు. విద్యార్థులు చదువుపట్ల నిర్లక్ష్యం చేయకుండా చదువులో రాణించిన తల్లితండ్రులకు విద్యనేర్పిన గురువులకు పేరుప్రఖ్యాతలు తీసుకరావాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంకు సంబందించిన వివరాలను, ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంఈఓ రాము, తేజున్నతిరెడ్డి, ఉన్నతపాఠశాలల ఎచ్ఎంలు రామ్మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం వెంకట్‌రెడ్డి, పూర్ణచందర్, నరేందర్, కుమారస్వామి, శేఖర్, వర కుమార్, వెంకట్‌రెడ్డి, సంధ్య, శ్వేత, సునిత, రాగిణి, పద్మావతి, సుజాత, సిఆర్‌పిలు శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపల్లిలో ఆరోగ్య శిబిరం

ఇనుగుర్తి, జూన్ 28, ప్రభాతవార్త

మండలంలోని కోమటిపల్లి గ్రామంలో మిడ్‌లెవల్ హెల్తు ప్రొవైడర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. రానున్న వర్షాకాలం సీజన్లో నీరు నిల్వ, సీజనల్ వ్యాదులు ప్రబలకుండ తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, పంచాయతీ కార్యదర్శి నిశాంత్, ఏఎన్ఎం మంజుల, ఆశా వర్కర్లు విజయ, మల్లిక, లలిత, బుజ్జి, సునిత గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ లైబ్రరీలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :



విద్యార్థుల సౌకర్యార్థం కేయూ వీసీ ఇన్‌చార్జి వాకాటి కరుణ ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో పరిశుద్ధ మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు రిజిస్ట్రారన ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన వాటర్‌ప్లాంట్‌ను రిజిస్ట్రార్ శుక్రవారం ప్రారంభించారు. డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, పొన్నాల రామయ్య, డా.ఎం.నరసింహారావు, రవిశంకర్, జితేందర్, గ్రంథాలయ అధికారులు ఇజాక్ ప్రభాకర్, తేజావత్ జావేర్, గ్రంథాలయ సిబ్బంది, బిల్డింగ్ విజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప దార్శనీకుడు పీవీ నరసింహారావు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :

గొప్ప దార్శనీకుడు పీవీ నరసింహారావు అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పీవీ విజ్ఞాన కేంద్రం సంచాలకులు డాక్టర్ జి.కిష్టయ్య ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన పీవీ.నరసింహారావు 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోనే ఉన్నతంగా చేసిన వ్యక్తి, ఆర్థికసంస్కరణలతో దేశాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తి పీవీ నరసింహారావు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని నేటితరం విద్యార్థులు, ఉద్యోగులు కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి, విభాగ అధిపతులు డాక్టర్ రమ, డాక్టర్ ఆర్.భారవిశర్మ, డాక్టర్ సంకేనేని వెంకట్, డా.సోమయ్య, డా.శ్రీనివాస్, డా.పి.వెంకటయ్య, డా.రమేష్, డా.సాయిదా, డా.మమత, డా.వంగాల సుధాకర్, బుర్రా సృజన ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జూలై15లోపు దూరవిద్య సైన్స్ కోర్సుల ఫీజు చెల్లించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :

కేయూ దూరవిద్యాకేంద్రం అందిస్తున్న పీజీ ఎమ్మెస్సీ బోటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సుల ద్వితీయ సంవత్సరం 2024-25 విద్యార్థులు జూలై 15వరకు కోర్సు ఫీజు చెల్లించాలని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య వల్లూరి రామచంద్రం, సహాయ సంచాలకులు డాక్టర్ బట్టి వెంకట గోపినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో ద్వితీయ సంవత్సరం తరగతులు త్వరలో మొదలు కానున్న దృష్ట్యా విద్యార్థులు కోర్సు ఫీజు (పరీక్ష ఫీజుతో సహా సంవత్సరం ఫీజు) చెల్లించాలని పేర్కొన్నారు. తమ ఫీజులను ఎస్బీఐ/యుబీఐ బ్యాంకుల ద్వారా డైరెక్టర్, ఎస్‌డీఎల్‌సీఈ కాకతీయ యూనివర్సిటీ పేరున కేయూ బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్ (ఎస్‌బీఐఎన్0020262) లో వరంగల్ నందు చెల్లుబాటు అయ్యేటట్లుగా తీసిన డీడీ ద్వారా గానీ దూరవిద్యా కేంద్రంలోని ఎస్బీఐ ఎక్స్‌టెన్షన్ కౌంటర్‌నుంచి చలానా ద్వారా గానీ ఫీజు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. కోర్సులు, ఫీజులు మరిన్ని వివరాలకోసంఫోన్ నంబర్ 0870-2461480 / 2461490 లలో సంప్రదించాలని ఆచార్య వల్లూరి రామచంద్రం, డాక్టర్ బట్టి వెంకట గోపినాథ్ వివరించారు.

## ఆర్థికసంస్కరణల వాది పీవీ నరసింహారావు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :



భారతరత్న మాజీ ప్రధానమంత్రి పీవీ.నరసింహారావు జయంతి సందర్భంగా వంగరలో నిర్వహించిన సభలో కేయూ అర్థశాస్త్ర విశ్రాంత ఆచార్యులు ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ దేశంలో నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టి విదేశీ మారక నిలువలు పెరగడానికి ఆరోజు తీసుకున్న నిర్ణయాలే నేడు భారతదేశం ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. భూసంస్కరణలు ప్రవేశపెట్టి తన భూమిని పేదలకు పంచాడని, నవోదయ పాఠశాలల ఏర్పాటుకు కృషిచేశాడని, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి దోహదపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ తీన్మార్‌మల్లన్న, ఆర్.వెంకట్‌రెడ్డి, ఒల్లాల రమేష్, మొండయ్య, కండె రమేష్, నాగయ్య, ప్రజలు పాల్గొన్నారు.

# గొప్ప పరిపాలన దక్షకుడు పీవీ నరసింహారావు

## కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

భారత రత్న, మాజీ ప్రధాని పీవీ గొప్ప పరిపాలన దక్షకుడు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 103 జయంతి సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీవీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వారనీ, ఆయన జయంతి సందర్భంగా అందరు ఇక్కడకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వరంగల్‌లో జన్మించి దేశ దశాదిశా మార్చిన మహానాయకుడు పీవీ నరసింహారావు అన్నారు. 1952లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పీవీ. ఎమ్మెల్యే, మంత్రి ముఖ్యమంత్రి, ప్రధాని పదవులను అలంకరించారని, సంస్కరణలకు బీజం వేసి కుంటుపడుతున్న దేశ ఎకానమిని పట్టాలెక్కించారని అన్నారు. ఆ ఫలాలు నేటి తరం అనుభవిస్తున్నామని అన్నారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా కూడా పీవీ అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారు. పీవీకి 17 బాషల్లో ప్రావీణ్యం ఉన్నప్పటికి తన మాతృబాష తెలుగు అభివృద్ధికి పీవీ ఎంతగానో కృషి చేశాడని అన్నారు. అంతకు ముందు పీవీ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు, ఆర్ధిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ రాధికగుప్తా, వరంగలన మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా అదికారులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో....

ఆర్ధిక సంస్కరణలతో దేశానికి దిశానిర్ధేశం చేసిన ప్రజ్ఞాశాలి, బహుముఖ ఆర్ధిక వేత్త బహుబాషా కోవిధుడు, దివంగత మాజీ ప్రధాని తెలుగుజాతి ముద్దుబిడ్డ పీవీ.నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, హనుమకొండ బస్టాండ్ కూడలిలో ఉన్న కాంస్య విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి అండ్ స్టేట్ ఫైనాన్స్ కమీషనర్ చైర్మన్ సిరిపిల్ల రాజయ్య, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, బంక సరళ, మనసా రాంప్రసాద్, గుంటి స్వప్న, తాళ్లపల్లి మేరి, బండారి జనార్ధన్, నల్ల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం దేవస్థానంలో గోల్‌మాల్ పనులు

**మేడారం దేవస్థానంలో గోల్‌మాల్ పనులు**

**-రుచిలేని భోజనాలు పెట్టి భక్తుల పొట్టకొడుతున్నారని ఆరోపణలు**

**-100 భోజనాలు సమకూర్చి అధికంగా నమోదు చేశారని విమర్శలు**

**-ఈ నెల 27న హుండీల లెక్కింపు రోజు రుచి లేని భోజనాలతో వెలుగులోకి ..**

మేడారం, ప్రభాతవార్త :

మేడారంలో దేవస్థానంలో గోల్‌మాల్ పనుల బాగోతం వెలుగులోకి వచ్చింది. కింది స్థాయి అధికారులు పాల్పడే పనులు ఈవోకు తెలిసే ఉంటుందని, కానీ ఎన్నడూ బయటకు పొక్కలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నెల 27న మేడారంలో దేవతలకు భక్తులు సమర్పించిన హుండీల కానుకలను లెక్కించారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, బయ్యక్కపేట నుంచి సమ్మక్క పుట్టింటి పూజారులు, చందా వంశస్తులు, పాత్రికేయులు, రెవెన్యూ అధికారులు, పోలీసులు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు హుండీల లెక్కింపు మొదటి భాగం అయింది. అందరికి దేవస్థానం అధికారులు హాల్‌లో భోజనాలను సమకూర్చారు. అందరూ కలిసి ఆకలి మంటతో ఉన్నందున భోజనం చేశారు. ఇందులో కొందరు అన్నం తింటున్న భోజనాలు రుచిలేవు ... ఇవేం వంటకాలు అని అనడంతో అందరూ ఆశ్చర్యపోయారు. నీళ్ళచారు, ఉడికి, ఉడకని అన్నం, ముక్కలు ఉడకని టమాటా చట్నీ సమకూర్చడంతో అందరూ రుసరుసలాడారు. నిజంగానే ఉన్నాయని ముక్కున వేలేసుకున్నారు. దేవస్థానం సిబ్బందిని నిలదీయగా పెద్దసార్లు తెచ్చిన బియ్యం, కూరగాయలు తాము వంట చేశామని అన్నారు. ఇందులో ఇంకొక తిరకాసు కూడా ఉంది. వంటలు చేసే పండితుడిని తీసుకుని వస్తే ఎక్కువ డబ్బులు అవుతాయని భావించిన దేవస్థానం అధికారులు ఎవరో ఒకరు మహిళలను మాట్లాడి. మేడారంకు చెందిన వాళ్ళతో వండిస్తున్నారు. వంటలు రాని వాళ్ళు ఉచిపచి లేని వంటలను వండి పెడుతున్నారు. ఇలా ప్రతి సారి హుంఈ లెక్కింపు రోజున ఈ విధంగా గోల్‌మాల్ చేయడం పరిపాటిగా మారంది. తెరచాటున నిధుల గోల్‌మాల్ కూడా చేసిన తతంగం మెలుగులోకి వస్తాయని అంటున్నారు. తక్కువ తెచ్చి ఎక్కువ బిల్లులు నమోదదు చేయడం, తెరచాటున అవినీతి బాగోతం చోటుచేసుకుంది. ములుగు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై విచారణ చేపడితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని పలువురు అంటున్నారు.

## సూరేపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి జిల్లా కేంద్రం నుంచి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి శుక్రవారం భువనగిరి బస్ స్టేషన్ కంట్రోలర్ లింగయ్యకు వినతిపత్రం అందజేశారు. యాద ిగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాాస్‌లకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు స్పందించి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిటన్లు చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, మురళి, ప్రభాకర్, నవీన్, మహేందర్, విద్యార్ధులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## వర్ష కాలం దృష్టిలో ఉంచుకొని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసిన సెక్రటరీ గణపతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలోనే కాకుండా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ప్రోగ్రాంను దృష్టిలో ఉంచుకొని గ్రామ సెక్రెటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో వాడ వాడణ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసి, గుంతలలో దోమల నివారణ చేయుటకు ప్రత్యేకంగా బ్లీచింగ్ పౌడర్‌తో పాటు దోమలు నిషేధించడం కోసం ఆయిల్ బాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు గ్రామ సెక్రెటరీ మిల్యాకి గణపతి తెలిపారు. ఇలా చేయడం వలన దోమల పెరుగుదల నివరణను అరికట్టవచ్చిని గ్రామ సెక్రటరీ మిల్యాకి గణపతి అన్నారు. దామేరలో ప్రతి రోడ్డు ఇరువైపులా వాడ వాడన ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, ఆశ కార్యకర్తలు గబ్బిట శ్రీలత, నర్మధ, కవ్వంపల్లి కవిత, కదరి శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సీఎంతో ప్రకటన చేయిస్తాం

**ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను సిక్స్‌మెన్ కమిటీ కలిశారు. రెండు జర్నలిస్టుల సొసైటీల జాగాలు క్లియర్ చేయడంతో పాటు, ఏ సొసైటిలో లేని వర్కింగ్ జర్నటిస్లుల కోసం అనువైన స్థలం కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డితో ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయిస్తామని మాట ఇచ్చారు. భూకేటాయింపులకు సంబంధించి సీఎంతో అధికారులను ఆదేశాలు జారీ చేయిస్తామని చెప్పారు. ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న జర్నలిస్టుల సొంత ఇంటి స్థలం విషయంలో సానూలంగా స్పందించాలని కోరారు. ఆ సిక్స్‌మెన్ కమిటీ తెలిపింది. ఎమ్మెల్యేలను కలిసిన సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బిఆర్ లెనిన్, కో-కన్వీనర్లు వేముల నాగరాజు, బొక్క దయాసాగర్, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపూరి సుధాకర్, బొల్లారం సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలను మంజూరు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

బ్యాంకర్లు నిర్ధేశించిన రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రాధాన్యతారంగాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2024-25 సంవత్సరంలో 2223.41 కోట్లు రుణ మంజూరుకు కమిటీ ఆమోదించిందని తెలిపారు. ఈ సందర్భంగా 12 రంగాలకు 1991.55 కోటుల రుణాలు మంజూరు లక్ష్యం కాగా 1453.32 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పీఎం ఈజిపి లక్ష్యం 75 యూనిట్లకు 243.74 కోట్లు లక్ష్యం కాగా 26 యూనిట్లు మంజూరు 96.31 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన లక్ష్యం మేరకు వ్యవసాయ, చేపలు పెంపకానికి, పామాయిల్ సాగు, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు, మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అట్టి ప్రాధాన్యత ను గుర్తించి మహిళా సంఘాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్.హెచ్.జి మహిళా సంఘాలకు రుణాలు మంజూరుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. వీధి వ్యాపారులకు మొదటి విడతగా



మంజూరు చేసిన 10, 20 వేలు చెల్లించిన 186 మందికి ఒక్కొక్కరికి 50 వేలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మన జిల్లాను నీతి అయోగ్ యాస్పిరేషనల్ జిల్లా గా ప్రకటించిందని, అట్టి యాస్పిరేషన్ జిల్లాలో 50 కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు లక్ష్యం కాగా 40 ఏర్పాటు చేశారని, మిగిలిన 10 ఏర్పాటు చేయాలని సూచించారు. కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుకు 1.20 కోట్లు సబ్సిడి మంజూరు చేసినట్లు తెలిపారు. రేగొండ లో బాంక్ బ్రాంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఎల్డిఎం కు సూచించారు. జిల్లాలో చేపలు, డ్రాగన్ పండ్ల తోటలు, గొర్రెలు పెంపకానికి మంచి అవకాశాలు ఉన్నాయని బ్యాంకర్లు ఇట్టి యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం తిరుపతి, ఆర్బిఐ నోడల్ అధికారి ఆలీబాబా, నాబార్డు ఈజిఎం రవి, డిఆర్డిఓ నరేష్, వ్యవ సాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవ రావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,జూన్,28,ప్రభాతవార్త*

ప్రతి ఒక్క పోలీస్ అధికారి దేశవ్యాప్తంగా జూలై 1నుండి అమలవుతున్న నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శుక్రవారం టౌన్‌పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడుతూ భారత ప్రభుత్వ నిర్ణయం మేరకు కొత్తచట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాలన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023పై పూర్తి అవగాహన కలిగినప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమన్నారు. కొత్తచట్టాలు అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరం అన్నారు. అప్పుడే బాధితుల నుండి వచ్చే పిర్యాదుల నుండి వచ్చే పిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చున్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విది విదానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని ప్రజలకు




మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు నూతన చట్టాలను నేర్చుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయ అధికారిగా వ్యవహరించిన డిసిఆర్‌బి డిఎస్పి గంగ్రాతి మోహన్, అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, సబ్‌డివిజన్‌లోని పోలీస్ అధికారులు తిరుపతిరావు, డోర్నకల్ సిఐ ఉపేందర్, ఎస్సై రమాదేవిలు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఋణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజి తరువాత**

ప్రారంభించారు. చైర్మెన్ తోట రమేష్ అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ నాబార్డు నిధులతో రూపాయలు 1కోటి 29లక్షలతో నిర్మించడం ఆనంధంగా ఉందని రైతులకు





నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని సీతక్క సూచించారు. నిధులు లేకున్నా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గతంలో అప్పటి కాంగ్రేస్ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఏకకాలంలో 2లక్షల ఋణ మాఫీ చేశారని ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తేది వరకు ఋణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నారని సీతక్క అన్నారు. అదే విదంగా మంగపేట మండలానికి అత్యంత ప్రమాధకరంగా మారిన గోదావరి కోతకు గురై వందలాధి ఎకరాలు గోదావరిలో కలిసి పోయాయని కరకట్టకు గతంలోనే టెండర్లు ప్రక్రియ పూర్తైందని అత్యాధునిక టెక్నాలజీతో కరకట్ట నిర్మాణం జరుగుతుందని తాను ప్రారంభోత్సవానికి వచ్చినా రాకున్నా సంబంధం లేకుండా కరకట్ట పనులు ప్రారంభించాలని సీతక్క అధికారులను ఆదేశించారు. అదే విదంగా ములుగు జిల్లాలో టూరిజం అభివృద్ధి చెందడానికి అవకాశాలు పుష్కల ంగా ఉన్నాయని పవిత్ర పుణ్యక్షేత్రం మల్లూరు గుట్ట , భోగాత జలపాతం, రామప్ప, లక్నవరం తదితర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్దం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్, రోడ్ల నిర్మాణం త్వరలోనే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుధ్యోగులను మోసం చేశారని తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుధ్యోగులకు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉధ్యోగాల తోపాటు, ప్రైవేట్ సెక్టార్‌లో ఉధ్యోగాలు వస్తున్నాయని తెలిపారు. త్వరలోనే జాబ్ మేళాను ఏర్పాటు చేసి ఉధ్యోగాల కల్పనకు కృషి చేయనున్నట్లు సీతక్క పేర్కొన్నారు.

**బిల్ట్‌ను పున ప్రారంభిస్తాం. సీతక్క.**

శుక్రవారం కమలాపురంలోని మూత పడిన బిల్ట్ ఫ్యాక్టరీని మంత్రి సీతక్క సందర్శించారు. బిల్ట్‌ను డిస్‌మెటల్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర్, ఐటీడిఏ పీఓ చిత్ర మిశ్రా, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో కలిసి అక్కడ ఉన్న మేనేజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. కమలాపురం బిల్ట్‌లో పాత యంత్రాలను, సామాన్లను తొలగిస్తున్నారు. పనులు పూర్తి చేసిన వెంటనే బిల్ట్ పున ప్రారంభానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీతక్క తెలిపారు. ఈకార్య క్రమంలో ములుగు కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు

**-ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు**

*కాటారం, జూన్ 28, ప్రభాతవార్త*



ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో స్థిత ప్రజ్ఞుడు, బహు భాషా కోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, పూర్వ ప్రధాన మంత్రి, భారతరత్న దివంగత పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త*



అంగన్‌వాడి కేంద్రాలను పటిష్టపరిచి, కేంద్రాల ద్వారా అందించే నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను మెరుగుపరిచేందుకు ఫ్రీ స్కూల్ ట్రైనింగ్ క్లాసులను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ మేరకు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని అంగన్‌వాడి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. జాతీయ విద్యావిదానం 2020 ప్రకారం దేశములోని పిల్లలందరికి విద్యావ్యవస్థ పై దృష్టి సారించేలా చేయాలని దిశా నిర్ధేశం చేశారు. ఇందుకోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని అమలు పరచాలని అన్నారు. ఫ్రీ స్కూల్ ద్వారా పిల్లల యొక్క మానసిక, శారీరక పెరుగుదల, వికాసము లాంటి విద్యా లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 644 అంగన్ వాడి కేంద్రాలు, మినీ అంగన్ వాడి కేంద్రాలు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఫ్రీ ప్రైమరి స్కూల్ విద్యార్థుల సామర్థ్యాలను సాధించే దిశగా కేంద్రాలను తయారు చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఒకటవ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలతో మాటామంతి గావించారు. సమావేశంలో సిడిపిఓ అవంతి, తాహసిల్దార్ ఎం.డి ఖాజా మొహియుద్దీన్, ఎంపీడివో జయశ్రీ, ఎంపీఓ రామకృష్ణ, ఆర్ఐ రాజు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, టీచర్‌లు సంధ్యారాణి, భాగ్యమ్మ, సుజాత, అరుణ, జ్యోతి, త్రివేణి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ పునరుద్ధరణ పనులకు బ్రేక్..!

*కాటారం(మహదేవపూర్), జూన్ 28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ పునరుద్ధరణ పనులకు బ్రేక్ పడినట్లు సమాచారం. బ్యారేజ్‌కి మొత్తం 85గేట్లు ఉండగా అందులో 20వ గేటు మొరాయించడంతో గ్యాస్ కట్టర్ల సహాయంతో కట్ చేసి గేటు భాగాలను విడదిశారు. వరదనీరు 7వ బ్లాక్‌లోకి రాకుండా ఉండేందుకు 6వ బ్లాక్‌లోని 23నుండి 26వ పియర్స్ మధ్యలో ఉన్న మూడు గేట్లను మూసివేసి అప్‌డౌన్‌లో చేపట్టిన సిసి బ్లాక్ రీ అరేంజ్మెంట్ పనులను పూర్తి చేస్తున్నారు. గ్రౌంటింగ్ షీట్స్ పైల్స్, గ్రౌండింగ్ సీకెంట్ పైల్స్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. బ్యారేజ్‌లోకి తీవ్రంగా వరద నీరు చేరుతుండడంతో పనులకు ఆటంకం కలుగుతున్నట్లు సమాచారం. దీంతో అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్‌లలో ఉన్న యంత్రాలను మూడు రోజుల ముందు నుండి పైకి తీసుకొస్తున్నారు. ఎగువ నుండి వర్షపు నీరు వస్తుండడంతో పనులకు అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. కాగా మొత్తానికైతే వర్షాకాలం తరువాత మేడిగడ్డ పునరుద్ధరణ పనులు కానున్నట్లు తెలియవచ్చింది.